మరణించిన సింధూ(ఫైల్‌ఫొటో)

గల్లంతైన అనుష్క(ఫైల్‌ఫొటో)

కన్నతండ్రి కిరాతకం

◆ ఇద్దరు కూతుళ్లను కాలువలోకి తోసేసి హత్య
◆ ఆడపిల్లలంటే ఇష్టం లేదంటూ దారుణం

కన్నతండ్రి కసాయిలా మారాడు. తన రక్తం పంచుకుని పుట్టిన ఇద్దరు కూతుళ్లను నీటిలో తోసేసి ఊపిరి తీశాడు. తండ్రి అన్న విచక్షణను మర్చిపోయి అకృత్యానికి పాల్పడ్డాడు. ఆడపిల్లలు తనకు వద్దనే అత్యంత దారుణ మనస్తత్వంతో వారిని కడతేర్చాడు. అనంతపురం జిల్లా బొమ్మనహాల్ మండలం నేమకల్లులో మంగళవారం నాడు వెలుగు చూసిన ఈ ఘటన ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది.

వార్త మెయిన్‌లో

వేతనాల్లో కోత.!



◆ శ్రీరామిరెడ్డి కార్మికుల జీతాలు తగ్గింపు
◆ నిరసన తెలిపే హక్కు కూడా బంద్
◆ కార్మికులతో బాండ్‌పేర్‌పై కాంట్రాక్టర్ సంతకాలు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఎక్కడైనా జీతాలు పెరుగుతాయి. కాని అనంతపురం జిల్లాలోని శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం పరిధిలో పనిచేసే కార్మికులకు మాత్రం జీతాలు తగ్గాయి. ఇది వరకు రూ.18,200 నెలసరి జీతమొస్తుండగా, ఇప్పుడు దానిని రూ.11,200కు కుదించారు. కాంట్రాక్టర్ చెప్పడమే కాకుండా అనేక షరతులతో పెట్టి మరీ బాండ్ పేపర్‌పై అంగీకార పత్రాలు తీసుకుని మరీ పనిలో పెట్టుకుంటామని చెప్పడం విడ్డూరంగా ఉంది. ఆయనకు కాంట్రాక్టు పొందే అర్హతేలేదని కార్మిక సంఘాలు చెబుతున్నా నిబంధనలకు పాతరేసి కాంట్రాక్టు దక్కించుకున్నట్టు ఆరోపణలున్నాయి. దీనిపై మాత్రం ఎటువంటి షరతుల్లేకపోవడం శోచనీయం.

అనంతపురం జిల్లాలో అతిపెద్ద తాగునీటి వ్యవస్థ కలిగున్నది శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం. కళ్యాణదుర్గం, రాయదుర్గం, మడకశిర ప్రాంతాల్లోని 850 గ్రామాలకు తాగునీటి అందిస్తున్న అతి పెద్ద ప్రాజెక్టు ఇది. 670 మంది వరకు కార్మికులు ఇందులో పనిచేస్తున్నారు. ఈ కార్మికులకు ఇప్పటి వరకు నెలకు రూ.18,200 వరకు వేతనాలొస్తూ ఉండేవి. తాజాగా ఆడపా వెంకటేశ్వరరావు అనే వ్యక్తికి కాంట్రాక్టు వచ్చింది. ఈయన ఈ కాంట్రాక్టు దక్కించుకున్నప్పటి నుంచి పాత కార్మికులపై ఒత్తిడి చేయడం ఆరంభించారు. ఇక నుంచి తాను రూ.11,200 మాత్రమే వేతనాలిస్తానని చెబుతున్నాడు. దీనికి అంగీకరించి బాండ్ పేపర్‌పై సంతకాలు చేయకుంటే తొలగిస్తామని బెదిరింపులకు దిగుతున్నాడు. అంతేకాకుండా జీతాలు నెలనెలా కావాలని అడగకూడదని, ధర్నాలు చేయకూడదని, సంఘాల్లో ఉండకూడదంటూ అనేక షరతులు అందులో పెట్టారు. ఈ నిబంధనలు చూసి కార్మికులు నివ్వెరపోతున్నారు. ఇప్పటి వరకు చూస్తే ఆరేడు నెలలు అయినా వేతనాలొచ్చే పరిస్థితి ఉండటం లేదు. దీంతో ఏడాదిలో ఒకటి, రెండుసార్లు సమ్మెల్లోకెళ్లినప్పుడు మాత్రమే జీతాలిస్తూ వస్తున్నారు. ఇక సమ్మె కూడా చేయడానికి వీల్లేదన్నట్టు కొత్త కాంట్రాక్టర్ షరతులు పెట్టడం చూస్తే కార్మికుల జీవనం ఏ రకంగా మారనుందన్నది ప్రశ్నార్థకంగా మారింది.

మిగిలిన తాగునీటి పథకాల్లో రూ.20 వేలకుపైనే

శ్రీరామిరెడ్డి కాకుండా సత్యసాయి తాగునీటి పథకంతోపాటు అనంతపురం నగర పాలక సంస్థ వంటి చోట్ల ఇదే తాగునీటి పథకంలో పనిచేసే కార్మికులకు నెలకు రూ.20 వేలకుపైగానే జీతాలొస్తుండటం గమనార్హం. ఇక్కడ వచ్చే రూ.18,200ల్లోనూ ఆరు వేలు కోతపెట్టేందుకు కాంట్రాక్టర్ సిద్ధపడ్డాడు. తిరిగి పాత పద్ధతిలోనే వేతనాలివ్వాలని కార్మికులు కోరుతున్నారు. ఈ మేరకు 23 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారు. తమ సమస్యలకు అధికారులతోపాటు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా ఎవరిలోనూ ఊలుకు లేకపోవడం శోచనీయం. కనీస వేతనాలు అమలు చేయకున్నా కాంట్రాక్టరుపై చర్యలు తీసుకునే పరిస్థితులు కనిపించడం లేదు.

సాంకేతికతతో పారిశ్రామిక ప్రగతి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

జెఎన్‌టియు నుంచి వర్చువల్‌గా పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి-అనంతపురం

క్వాంటం సాంకేతిక పరిజ్ఞానం పెంచుకుని విద్యార్థులు యువ పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం ఉదయం వైజర్ (డీప్ టెక్ / ఎఐ / క్వాంటం) కోర్సుల్లో నమోదైన విద్యార్థులు, ఫ్యాకల్టీలను ఉద్దేశించి ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి సంబంధించి అనంతపురం జెఎన్‌టియు విశ్వవిద్యాలయం ఎన్‌టిఆర్ ఆడిటోరియంలో నుంచి విద్యార్థులు, ఫ్యాకల్టీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ విద్యార్థులు క్వాంటం సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్‌లో ఇది మంచి అవకాశాలను అందిస్తుందన్నారు. అనంతరం అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల సిఎస్‌ఇ మూడవ సంవత్సరం చదువుతున్న సుమప్రభ అనే విద్యార్థిని క్వాంటం టెక్నాలజీ గురించి ముఖ్యమంత్రితో వర్చువల్‌గా మాట్లాడారు. అనంతపురం జెఎన్‌టియు అవలంభిస్తున్న క్వాంటం టెక్నాలజీపై తెలియజేశారు. క్వాంటం టెక్నాలజీని జెఎన్‌టియు సిలబస్‌లో భాగం చేసిందన్నారు. ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగంగా ఉంటోందని తెలిపారు. దీనిని అందుబాటులోకి తెచ్చిన వైస్ ఛాన్సలర్ హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపాల్ పి.చెన్నారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒఎస్‌డిటు విసి ఎన్.దేవన్న, ఫ్యూచర్ స్కిల్స్ డెవలెప్‌మెంట్ డైరెక్టర్ సి.శోభా బిందుతో పాటు యూనివర్సిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

క్వాంటం వాలీలో ప్రసంగిస్తున్న చంద్రబాబు నాయుడు, జెఎన్‌టియు నుంచి ముఖ్యమంత్రితో మాట్లాడుతున్న విద్యార్థి సుమప్రభ

కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న పాత్రికేయులు

కలెక్టర్ దృష్టికి ప్రెస్‌క్లబ్ అభివృద్ధి అంశం

9 మందితో అడ్ హక్ కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురం జిల్లా ప్రెస్‌క్లబ్ అభివృద్ధి, జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు తీసుకోవాలని పాత్రికేయ సంఘాల నేతలు, పాత్రికేయులు కలెక్టర్ ఓ.ఆనంద్‌ను కోరారు. మంగళవారం పాత్రికేయుల ఆధ్వర్యంలో కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ కొన్నేళ్లుగా ప్రెస్‌క్లబ్ పురోగతి కుంటుపడిందన్నారు. కొందరు వ్యక్తుల ప్రమేయంతో అభివృద్ధికి ఆటంకాలు ఏర్పడుతున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రెస్‌క్లబ్ నిర్వహణ, కార్యకలాపాలు సక్రమంగా నిర్వహించుకునేందుకు చట్టబద్ధమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ ప్రెస్‌క్లబ్‌కు చట్టబద్ధమైన, హేతుబద్ధతతో కూడిన కార్యనిర్వాహక వర్గాన్ని ఏర్పాటు చేసుకోవడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ అంశంపై అనంతపురం అర్బన్ తహశీల్దార్ మోహన్, డిసిఒ అరుణకుమారిలను విచారణ అధికారులుగా నియమించారు. వెనువెంటనే తహశీల్దార్, డిసిఒలు జిల్లా ప్రెస్‌క్లబ్‌కు చేరుకుని విచారణ చేపట్టారు. డిఐపిఆర్‌ఒ ఎ.బాలకొండయ్య, సిఐ యాదవ్ సమక్షంలో విచారణ అధికారులు పంచనామా నిర్వహించి ప్రెస్ క్లబ్ ప్రధాన ద్వారానికి సీళ్లు వేసి సీజ్ చేశారు.

జిల్లా ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి అడ్‌హక్ కమిటీ

కలెక్టర్ కలిసిన అనంతరం ప్రెస్‌క్లబ్ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సీనియర్ జర్నలిస్టులతో కూడిన సభ్యులతో అడ్‌హక్ కమిటీ ఏర్పాటైంది. కమిటీలో పయ్యావుల ప్రవీణ్, రాచమల్లు భోగేశ్వర్ రెడ్డి, కేపి.కుమార్, రేపటి రామాంజనేయులు, షఫీఉల్లా, అక్బర్, నాగేంద్ర నాథ్ రెడ్డి, హనుమంత రెడ్డి, చంద్రశేఖర్‌లను జర్నలిస్టులు ఏకాభిప్రాయంతో నియమించుకున్నారు.

ప్రెస్‌క్లబ్ నూతన అడహక్ కమిటీ సభ్యులు

వేతనాలు ఇవ్వకుంటే ఏం తిని బతకాలి..?

సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి-కొనసాగిన గ్రామ పంచాయతీ కార్మికుల రిలే దీక్షలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

'నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయి.. ఏనెలకు ఆ నెల వేతనాలు అందితేనే కుటుంబాలు గడుస్తాయి... అలాకాకుండా నెలల తరబడి వేతనాలు ఇవ్వకుంటే కార్మికులు ఏం తిని బతకాలి' అంటూ సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి ప్రశ్నించారు. బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు, కార్మికులు కలెక్టరేట్ ఎదుట చేపట్టిన రిలే దీక్షలు మంగళవారం రెండవరోజుకు చేరుకున్నాయి. వీరి దీక్షలకు మద్దతుగా సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులకు, నెలల తరబడి బకాయి బడిన వేతనాలు చెల్లించాలని, పిఎఫ్, ఈఎస్‌ఐ, సౌకర్యం కల్పించాలని, వారి సమస్యల పరిష్కారం కోసం రెండు రోజులుగా రిలే దీక్షలు చేపట్టిన అధికారులు స్పందించకపోవడం అన్యాయంగా ఉందన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు చేస్తున్న పోరాటం న్యాయమైందన్నారు. జీతాలు పెంచమని, ఉద్యోగాలు రెగ్యులర్ చేయమని వారు అడగలేదన్నారు. చేసిన పనికి నెలలు తరబడి, బకాయి పడిన వేతనాలు చెల్లించమని అడుగుతున్నారని తెలిపారు. ఇప్పుడున్న ప్రభుత్వంలో పని చేసిన కాలానికి జీతాలకు కూడా ధర్నాలు చేయాల్సి రావడం బాధాకరం అన్నారు. కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను ఈ గ్రామ పంచాయతీ కార్మికులే కాపాడారని, ప్రజలందరూ ఇంటికే పరిమితమైన, కార్మికులు మాత్రం వీధుల శుభ్రం చేసి గ్రామీణ ప్రాంతాలని పరిశుభ్రంగా ఉంచారని తెలిపారు. కరోనా పేషంట్ల కోసం ఏర్పాటు చేసిన సెంటర్స్‌లో కూడా ధైర్యంగా పని చేశారన్నారు. అలాంటి వారికి కడుపునిండా పట్టెడన్న పెట్టడానికి ఈ ప్రభుత్వానికి చేతులు రావడం లేదా అంటూ ప్రశ్నించారు. అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు పెరుగుతున్న గ్రామ పంచాయతీ కార్మికులకు మాత్రం నయా పైసా పెరగలేదని ఆవేదన చెందారు. గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్, జిల్లా గౌరవాధ్యక్షులు గోపాల్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా అనేక రోజులుగా సర్పంచు దగ్గర నుంచి కలెక్టర్ వరకు అందరికీ జీతాలు చెల్లించాలని వేడుకున్నా స్పందించని కారణంగానే కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్నామన్నారు. తాము చేస్తున్న ఆందోళనపై ఏ ఒక్క అధికారి కూడా స్పందించకపోవడం బాధాకరమన్నారు. దీంతో బుధవారం కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బంధం చేస్తామంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పండ్ల తోటల రైతుసంఘం జిల్లా కార్యదర్శి శివారెడ్డి, సంజీవరెడ్డి, గ్రామ పంచాయతీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మధు, జిల్లా కోశాధికారి నూర్‌భాషా, జిల్లా ఉపాధ్యక్షులు ఎరినాగప్ప, నాగభూషణ, ఆదినారాయణ, పెద్దన్న, కమిటీ సభ్యులు, సుబ్బు, పవన్, నాగరాజు, సుధాకర్, కదిరయ్య తదితరులు పాల్గొన్నారు.

దీక్షలో మాట్లాడుతున్న సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి

'చలో రాజ్‌భవన్'ను జయప్రదం చేద్దాం

ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం

ఉపాధి హామీ హక్కు చట్టాన్ని నీరుగార్చే విధంగా కొత్తచట్టాన్ని తెచ్చిన కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ ఈనెల 27న చేపట్టనున్నట 'చలో రాజ్ భవన్' విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేద్దామని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవరెడ్డి, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఉరవకొండ మండల పరిషత్ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గాంధీ పేరును తొలగించి జి రామ్ జి పేరుతో తెచ్చిన ఉపాధి హామీ కొత్త చట్టాన్ని రద్దు చేయాలన్నారు. ఉపాధి చట్టాన్ని బలోపేతం చేసి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రభుత్వం కొత్త బిల్లును తెచ్చి ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేస్తూ రాష్టాలపై భారం పడే చర్యలను మానుకోవాలన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ చట్టంపై తీవ్రమైన దాడి మొదలైందన్నారు. పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతనాలు పెరుగుదల, పనిదినాల పెంపు సవ్యంగా లేకపోవడం, సగటు వేతనం రూ.240కి తగ్గించడం చూస్తుంటే ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభుత్వం సీత కన్ను వేసిందనే విషయం అర్థం అవుతుందన్నారు. గత యుపిఎ ప్రభుత్వంలో చట్టం తెచ్చినప్పుడు కేంద్రం 90 శాతం నిధులు, రాష్ట్రాలు 10 శాతం నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే, ప్రస్తుత మోదీ ప్రభుత్వం రాష్ట్రాలపై భారం పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోందన్నారు. చట్టం మార్పును ప్రజల ముందు పెట్టకుండా, ప్రజలు, మేధావులు, పౌరసంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదం చేయడం విచారకరమన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని, ఉపాధి కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టం ఉపసంహరించాలని, రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుసంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి, కౌలు రైతుసంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకటేసులు, ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు డి.సుల్తాన్, గన్నె మల్లేష్, రామన్న, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న ఎపి వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

మార్కెట్ యార్డు అభివృద్ధికి నిధులు కేటాయించాలి

ఛైర్మన్ హనుమంతురెడ్డి

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

రాయదుర్గం మార్కెట్ యార్డు అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు విజయసునీతను కోరినట్లు మార్కెట్ యార్డు ఛైర్మన్ హనుమంతురెడ్డి తెలిపారు.కడపలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రాయలసీమ రీజియన్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ల అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా రాయదుర్గం మార్కెట్ యార్డ్ అభివద్ధి, వసతుల కల్పన కోసం చేసిన ప్రతిపాదనల విషయాన్ని ఆమెకు వివరించారు. గతంలో పంపిన ప్రతిపాదనలలో కొన్నింటిపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అభ్యంతరాలకు సంబంధించి పూర్తిస్థాయిలో విశదీకరించినట్లు చెప్పారు. రైతులకు మెరుగైన వసతులు కల్పించే ఉద్దేశంతో చేసిన ప్రతిపాదనలను ఆమోదించాలని కోరగా వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకులు విజయసునీత సానుకూలంగా స్పందించారన్నారు.

మార్కెటింగ్ సంచాలకులు విజయ సునీతతో మాట్లాడుతన్న హనుమంతురెడ్డి

సబ్‌స్టేషన్లు, భూగర్భ విద్యుత్ కేబుల్‌కు ప్రతిపాదనలు

మంత్రికి ఎమ్మెల్యే వినతి

ప్రజాశక్తి-అనంతపురం

అనంతపురంలో నాణ్యమైన సరఫరా కోసం అదనపు విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే అధికారుల ద్వారా ప్రతిపాదనలు సిద్ధం చేయించిన ఎమ్మెల్యే మంగళవారం విజయవాడలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిశారు. నగరంలో విద్యుత్ డిమాండ్‌ను ఎక్కువగా ఉందని, నివాస మరియు వాణిజ్య రంగాలకు నిరంతరాయంగా సరఫరాను అందించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకే ఐదు అదనపు 33/11కెవి విద్యుత్ సబ్‌స్టేషన్‌లను మంజూరు చేయాలని కోరారు. ఇందులో లక్ష్మీనగర్ (ఇండోర్), ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతం, ఏ.నారాయణపురం, ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతం, కళ్యాణదుర్గం రోడ్డులో విద్యుత్ సబ్ స్టేషన్ల అవసరం ఉందన్నారు. ఇందుకు అవసరం ఉన్న అంచనాలను మంత్రికి వివరించారు. మరోవైపు పెరుగుతున్న పట్టణ మౌళిక సదుపాయాల కోసం, భద్రత దృష్ట్యా అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై మంత్రి గొట్టిపాటి సానుకూలంగా స్పందించారు. ఆయా ప్రతిపాదనలపై అధికారులతో చర్చించి నిధులు మంజూరు చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ నగరంలో విద్యుత్ సమస్యలు తీర్చడానికి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. భవిష్యత్ లో ఎక్కడా అవాంతరాలు లేకుండా అదనపు సబ్ స్టేషన్లు తీసుకురావడంతో పాటు అండర్ గ్రౌండ్ కేబుల్ ఏర్పాటు చేస్తున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

బోధన, పరిశోధనపై దృష్టి కేంద్రీకరించాలి

ప్రజాశక్తి-అనంతపురం

బోధనతోపాటు పరిశోధనపై దృష్టిని కేంద్రీకరించాలని కళాశాల విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి.రవీంద్రనాథ్ సూచించారు. మంగళవారం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో అధ్యాపకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యా రంగం అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. నూతన విద్యా విధానం విద్యార్థుల పురోగతికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. భిన్న అంశాల్లో విద్యార్థులను తీర్చిదిద్దేలా పాఠ్యాంశాలు ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం కళాశాలలో నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదులు, హాస్టల్ మెస్‌హాల్‌ను సందర్శించారు. నిర్మాణ సంబంధించిన విషయాలను ఇంజినీర్ రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ పద్మశ్రీని అడిగి తెలుసుకున్నారు. నూతనంగా నిర్మిస్తున్న భవనాలు త్వరగా పూర్తి అయ్యేలాగా చూడాలని సూచించారు. అనంతరం అధ్యాపక సంఘాల వార్షిక క్యాలెండర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముట్టాల పంచాయతీ తనిఖీ

ప్రజాశక్తి-ఆత్మకూరు

మండల పరిధిలోని ముట్టాల గ్రామ పంచాయతీని జిల్లా పరిషత్ సిఇఒ శివశంకర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా గ్రీన్ అంబాసిడర్ చేపట్టిన చెత్త సేకరణను పరిశీలించారు. తర్వాత గ్రామంలో పర్యటించి పొడిచెత్త, తడిచెత్తపై అవగాహన కల్పించారు. తర్వాత తాగునీటి సమస్యలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. సచివాలయం వద్ద పెంచుతున్న వనాన్ని చూసి మొక్కలు బాగా పెరిగాయని సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ చెందిన ఎస్‌డబ్ల్యుపిసి షెడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ జి.లక్ష్మీనరసింహ, పంచాయతీ కార్యదర్శి మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్ వేణు, తదితరులు పాల్గొన్నారు.

వంద విద్యాసంస్థల్లో వేమన పద్యపోటీలు

ప్రజాశక్తి-అనంతపురం

వేమన పద్యాల ద్వారా విద్యార్థుల్లో మానవీయ విలువలు, తెలుగు భాష విశిష్టతను పెంపొందించేందుకు వంద విద్యాసంస్థలో వేమన పద్యపోటీలు నిర్వహించనున్నట్లు వేమన పౌండేషన్ కార్యదర్శి డా.అప్పిరెడ్డి హరినాథరెడ్డి తెలిపారు. ఈమేరకు ఆయా ఆహ్వాన పత్రాలను వేమన పౌండేషన్ అధ్యక్షులు, మాజీ వైస్ ఛాన్సలర్ కాడా రామకృష్ణారెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 19న వేమన జయంతి సందర్భంగా ఆయా ఎంపిక చేసిన విద్యాసంస్థల్లో పోటీలు నిర్వహించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యాసంస్థలు సెల్.. 99639 17187ను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేమన ఫౌండేషన్ సభ్యులు మనోహర్‌రెడ్డి, ఫణిరాజు, కృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ నివారణపై అవగాహన

గుత్తి : గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఉమెన్ ఎంపవర్మెంట్ విభాగం ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధి నివారణపై విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా బెంగళూరుకు చెందిన ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ శ్వేత హాజరై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. సరైన జీవనశైలి, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలు, శారీరక వ్యాయామం చేయటం వల్ల క్యాన్సర్ దరిచేరదన్నారు. జంక్ ఫుడ్, ఫాస్ట్ ఫుడ్, అధిక శాతం నూనె, చక్కెరతో కూడిన ఆహారాలకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నమ్రత, ఎఒ ఇంతియాజ్ బాషా, ఉమెన్ ఎంపవర్‌మెంట్ విభాగం అధిపతి సుమన్ గోపీనాథ్, అధ్యాపకులు, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎన్‌హెచ్ ఎస్‌ఇ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నేషనల్ హైవే నూతన ఎస్‌ఇగా పదవీ బాధ్యతలు స్వీకరించిన జి.సంజీవరాయుడు మంగళవారం కలెక్టరేట్‌లోని కలెక్టర్ ఛాంబర్‌లో కలెక్టర్ ఓ.ఆనంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమొక్క అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

'ఉపాధి'ని యథావిధిగా కొనసాగించాలి

రైతు కూలీ సంఘం నాయకుల నిరసన

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలని దాని స్థానంలో తీసుకొచ్చిన విబిజిరాంజి చట్టాన్ని రద్దు చేయాలని రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆ సంఘం ఆధ్వర్యంలో నగరంలోని టవర్‌క్లాక్ కూడలిలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలకు ఉపాధికి భరోసా కల్పించేందుకు విబిజిరాంజి తీసుకొచ్చామని కేంద్ర ప్రభుత్వం చెబుతుండటం కుట్రపూరితంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వాటా కేటాయించాలని మెలిక పెట్టడం పథకాన్ని నిర్వీర్యం చేయడంలో భాగంగా పేరు మార్పు నూతన చట్టం తీసుకొచ్చినట్లు ఉందన్నారు. పేదల అన్నం పెడుతున్న పథకానికి తూట్లు పొడిచేలా అనుసరిస్తున్న విధానాలు ఉప సంహరించాలని, ర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు రామాంజనేయులు, రాధమ్మ, పార్వతి, మల్లీశ్వరి, రమ్య, భూదేవి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న రైతు కూలీ సంఘం నాయకులు

నేత్రదానం

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని కమలానగర్‌లో అనారోగ్యంతో మృతిచందిన టి.వనజ (72) నేత్రాలను వారి కుమారులు ఫణిప్రసాద్, రఘువంశీకృష్ణ మంగళవారం దానం చేశారు. వనజ మృతిచెందిన విషయం తెలుసుకున్న సాయిట్రస్టు వారు మృతురాలి కుటుంబం వద్దకు వెళ్లి నేత్రదానంపై ఆవగాహన కలిగించి అంగీకార పత్రాల్లో సంతకం తీసుకున్నారు. అనంతరం ఎల్‌వి ప్రసాద్ ఆసుపత్రి ఆప్తమాలిక్ అసిస్టెంట్ ప్రసాద్ వచ్చి వనజ నేత్రాలను సేకరించి హైదరాబాద్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో సాయిట్రస్టు అధ్యక్షుడు విజయ సాయికుమార్, రాఘవేంద్ర, విజయభాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం చేసిన టి.వనజ (పాతచిత్రం)

మహారాజశ్రీ ఆళ్ళగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S. No. 35/2025

ఎ. రమేష్ ....వాది

V/s.

ఏలువ అరుణ W/o. ఈ.చంద్రశేఖర్,
ఇ.నెం. 18-151-1, తపోవనం,
అనంతపురం పోస్టు & జిల్లా .... ప్రతివాది

వాది, ప్రతివాది అయిన మీపైన బాకీ రాబట్టుకొనుటకు పై కోర్టు వారి ఎదుట దావా దాఖలు చేసి వున్నారు. ప్రతివాది అయిన మీకు పై దావాలో మీ హాజరు నిమిత్తము 07-01-2026వ తేదీన వాయిదా వుంటున్నది. కావున ప్రతివాది అయిన మీరు పై కోర్టు వారి ఎదుట 07-01-2026వ తేదీన ఉదయం 10-30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షము నందు పై దావా తీర్మానించ బడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేదీ : 07-01-2026

పి.యస్. మహబూబ్‌బాష
వాది తరపున అడ్వకేట్,
చాగలమర్రి పోస్టు,
నంద్యాల జిల్లా.

IN THE COURT OF THE Ist ADDL. JUNIOR CIVIL JUDGE, ANANTAPURAMU
O.S. No: 280/2023

Between:
State Bank Of India, Tilak Road Branch, Anantapuramu ...**Plaintiff**

And

Sri Sairam Mahila Podupu Sangham, By its president T. Yamini and others ...**Defendants**

NOTICE TO DEFENDANT'S

D1: Sri Sairam Mahila Podupu Sangham, By its president T.Yamini W/o T.Krishna, R/at D.No:13-2-901-A, Sreenivasa Nagar, Anantapuramu.
D2: Sri Sairam Mahila Podupu Sangham, By its Secretary B.Rajeswari W/o Ramakrishna, D.No: 13-2-630, Sreenivasa Nagar, Anantapuramu.
D3: D.Bhanubi W/o D.Khasimvali, R/at D.No:13-3-45-A, Sreenivasa Nagar, Anantapuramu.
D4: G.Chandrakala W/o Naraswamy, D.No:13-2-58A, Ramachandra Nagar, Anantapuramu.
D5: D.Imambi W/o D.Kabeer, D.No:13-2-902, Sreenivasa Nagar, Anantapuramu,
D6: B.Sarada D/o B.Sanjappa, sinceure, D.No:13-2-840, Sreenivasa Nagar, Anantapuramu.
D7:L.Aruna W/o Late Salman Raj, D.No: 13-2-58 Ramachandra Nagar, Ananthapuramu.
D8: P.Tejasree D/o Madhusudhan Babu, Dependant, D.No:13-3-45-A, Sreenivasa Nagar, Anantapuramu.
D9: K.Sai Ramya W/o Ramanamurthy, D.No:13-2-838, Sreenivasa Nagar, Anantapuramu.
D10: M.Kalavathi W/o Santhi Kiran, D.No:13-2-839, Sreenivasa nagar, Anantapuramu.

పై నెంబరు కేసులో ప్రతివాదులు అయిన మీ హాజరు నిమిత్తము 08-01-2026వ తేది ఉదయం 10:30 గంటలకు వాయిదా వేసినారు. ఆ రోజు మీరు స్వయంగా గానీ లేక వకీలు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఏమైన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(By order of the court)
A.SURESH KUMAR,
Advocate, Anantapuramu, Cell No: 9440204098

మహారాజశ్రీ ఆళ్ళగడ్డ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No. 507/25 in O.S. No. 35/2025

ఎ. రమేష్ .... పిటిషనర్/వాది

V/s.

ఏలువ అరుణ W/o. ఈ.చంద్రశేఖర్,
ఇ.నెం. 18-151-1, తపోవనం,
అనంతపురం పోస్టు & జిల్లా ....రెస్పాండెంట్/ప్రతివాది

పిటిషనర్/వాది, రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీపైన బాకీ రాబట్టుకొనుటకు పై కోర్టు వారి ఎదుట దావా దాఖలు చేసి మరియు ఈ క్రింది షెడ్యూలు ప్రాపర్టీని Attachment before Judgement క్రింద అర్జీ దాఖలు చేసివున్నారు. రెస్పాండెంట్ అయిన మీకు పై అర్జీలో మీ హాజరునిమిత్తం 07-01-2026వ తేదీన వాయిదా వుంటున్నది. కావున రెస్పాండెంట్ అయిన మీరు పై కోర్టు వారి ఎదుట 07-01-2026వ తేదీన ఉదయం 10-30 గంటలకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షము నందు పై అర్జీని తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

షెడ్యూలు :

అనంతపురం జిల్లా మరియు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్-రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్‌లో చేరిన ఎ. నారాయణపురం గ్రామంలో వున్న సర్వే నెం. 115-2 ఎ. 0-50 సెంట్స్ తూర్పు : సర్వే నెం. 116 భూమి, దక్షిణం : వి. చంగలరాయుడు మరియు వగైరా ఇదే సర్వే నెంబరులోని భూమి : పడమర : తోట మధుసూదన్, చలసాని జగన్నాథం గార్ల నుండి కె. ప్రసాద్ జ.ప పొందిన ఇదే నెంబరులోని మిగతా భూమి : ఉత్తరం : సర్వేనెం. 115/3 భూమి.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

వాయిదా తేది : 07-01-2026

పి.యస్. మహబూబ్‌బాష
పిటిషనర్ తరపున అడ్వకేట్,
చాగలమర్రి పోస్టు,
నంద్యాల జిల్లా.

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపిడిఒ సూర్యనారాయణ

సచివాలయం తనిఖీ

ప్రజాశక్తి-శెట్టూరు

మండల పరిధిలోని ఒంటారెడ్డిపల్లి గ్రామ సచివాలయం-4ను కంబదూరు ఎంపిడిఒ సూర్యనారాయణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. అంతేగాకుండా విధులు సక్రమంగా నిర్వర్తించి ప్రజలకు సేవలు అందించాలన్నారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు.

అవార్డు గ్రహీతలకు సన్మానం

ప్రజాశక్తి-రాయదుర్గం

సైబర్ నేర పరిశోధన, ఛేదనలో అత్యంత సాహసం ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ఎబిసిడి అవార్డు అందుకున్న రాయదుర్గం పోలీసులను మంగళవారం రాయదుర్గం ఆర్‌అండ్‌బి అతిథిగృహంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విప్ కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ సైబర్ బాధితులు విపరీతంగా పెరిగిపోతున్నారన్నారు. నేరాల నివారణ విషయంలో పోలీసులు ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ ప్రజలందరిని అప్రమత్తం చేస్తూనేనున్నా కొత్త సైబర్ నేరాలు వెలుగు చూస్తూనే ఉన్నాయన్నారు. ఓ సీనియర్ ఐపిఎస్ అధికారి సహితం సైబర్ నెరగాళ్ల ఉచ్చులో పడి తుపాకితో కాల్చుకొని ఆత్మహత్యాయత్నం చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. చాలా మంది పెద్ద పెద్ద వాళ్లు డిజిటల్ అరెస్టుల పేరుతో సైబర్ నేరాల బారిన పడుతున్నారన్నారు. కాంట్రాక్టర్లు, ఎమ్మెల్యేలు, రాజకీయ నాయకులు, సినిమా వాళ్లు డిజిటల్ అరెస్టులకు బాధితులుగా మారుతున్నారన్నారు. చదువుకున్న వాళ్లు, టెక్కీలు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు కూడా సైబర్ నేరాల బాధితులుగా మారిపోతుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇలాంటి సందర్భంలో కణేకల్ పోలీస్‌స్టేషన్‌లో సైబర్ నేరాన్ని ఛేదించటానికి ఎస్పీ జగదీష్ నేతృత్వంలో నియమించిన బృందానికి రాష్ట్ర స్థాయి ఎబిసిడి అవార్డు అందడం అభినందనీయమన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు డిఎస్పీ, ఇన్స్‌పెక్టర్లు, సబ్ ఇన్స్‌పెక్టర్లు, కానిస్టేబుళ్ల మొత్తం టీంగా ఏర్పడి దేశంలోనే అత్యంత మారుమూలన ఉండే నేపాల్ సరిహద్దు ప్రాంతమైన ఉత్తరాఖండ్లో 20, 25 రోజులు గడిపారన్నారు. ఒక కానిస్టేబుల్ నేరుగా సైబర్ నేరగాళ్ల ముఠాలోచేరి 17, 18 రోజులు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితుల్లో వాళ్లతోనే ఉంటూ వాళ్ల మోడ్ ఆఫ్ ఆపరేషన్ తెలుసుకున్నారన్నారు. ఆఖరికి ఎంతో సాహసోపేతంగా కేసును ఛేదించడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వసంతబాబు, డిఎస్పీ రవి బాబు, రాయదుర్గం రూరల్ సిఐ వెంకటరమణ, అర్బన్ సిఐ జయనాయక్, కణేకల్ ఎస్ఐ నాగమధు, తదితరులు పాల్గొన్నారు.

సన్మాన గ్రహీతలతో విప్ కాలవ శ్రీనివాసులు

'అనంతలక్ష్మి'లో క్రిస్మస్ వేడుకలు

అనంతపురం : పట్టణంలోని ఇటికలపల్లి సమీపంలో ఉన్న అనంతలక్ష్మి ఇంటర్నేషనల్ పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటికలు ప్రదర్శించారు. ముఖ్యంగా క్రీస్తు జన్మకతను వివరించే కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ అనంత రాముడు, వైస్ ఛైర్మన్ రమేష్‌నాయుడు, సిఎఒ నరసింహారావు, ప్రధానోపాధ్యాయురాలు శాలిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విధి నిర్వహణలో క్రమశిక్షణ తప్పనిసరి : డీఎస్పీ

ప్రజాశక్తి-కణేకల్లు

విధుల నిర్వహణలో పోలీసు సిబ్బంది నిబద్ధత, క్రమశిక్షణను తప్పనిసరిగా పాటించాలని డీఎస్పీ రవిబాబు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో డీఎస్పీ వార్షిక తనిఖీ చేపట్టారు. ఇందులో భాగంగా పోలీస్‌స్టేషన్ మండల పరిపాలన వ్యవస్థ, కేసుల నమోదు విధానం, దర్యాప్తు పురోగతి రికార్డుల నిర్వహణ, తదితర అంశాలను పరిశీలించారు. తర్వాత పెండింగ్, కోర్టు సంబంధిత కేసులు, ఎఫ్ఐఆర్‌లు కేసులు, డైరీలు, జనరల్ డైరీ, స్టేషన్ హౌస్, రికార్డులు సీజ్ చేసిన వస్తువుల భద్రత, తదితర అంశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి పోలీస్ శాఖపై విశ్వాసం పెంపొందించేలా పని చేయాలన్నారు. నేరాల నియంత్రణ రౌడీ షీటర్లు అనుమానితులపై నిరంతర నిఘా కొనసాగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, కణేకల్లు ఎస్ఐ నాగమధు, ట్రైనీ ఎస్ఐ నారాయణరెడ్డి, స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

స్టేషన్ సిబ్బందితో మాట్లాడుతున్న డీఎస్పీ రవిబాబు

ప్రజాశక్తి క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-బొమ్మనహాల్

ప్రజాశక్తి దినపత్రిక రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం మండల రెవెన్యూ కార్యాలయంలో కో ఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ మల్లికార్జున, తహశీల్దార్ మునివేలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజల పక్షం ఉండే ప్రజాశక్తి దినపత్రిక ప్రతిఏటా నూతన సంవత్సర క్యాలెండర్‌ను ముద్రిస్తుండం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ బాలకృష్ణ, వీఆర్వో యుగంధర్, సురేంద్ర, సుధాకర్‌నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

పోకిరీలపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కూడేరు

అనంతపురం జిల్లాకేంద్రంలో పోకిరీలపై కఠిన చర్యలు తీసుకోవాలని విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. జిల్లాకేంద్రంలో పోకిరీలు వ్యవహరిస్తున్న తీరుతో ప్రజలు తమ ప్రాణాలను అరిచేతులలో పెట్టుకుని ఎప్పుడు ఏం జరుగుతుందో అని భయాందోళనకు గురవుతున్నారన్నారు. ఏకంగా పోలీసులపైనే దాడులకు దిగుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవాలన్నారు. వెంటనే పోలీస్ శాఖ స్పందించి పోకిరీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆర్థికమంత్రి కేశవ్‌కు బొకే అందజేస్తున్న టిడిపి నాయకులు

ఆర్థికమంత్రి కేశవ్‌ను కలిసిన టిడిపి నేతలు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

విజయవాడలో ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ భేటీ అయ్యారు. ఆయనతో పాటు అనంతపురం జిల్లా నూతన జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా నియమితులైన పూలనాగరాజు, శ్రీధర్ చౌదరి జిల్లా టిడిపి నాయకులు మంత్రిని కలిసి శుభాకంక్షలు తెలిపారు. నియోజవర్గ పరిధిలోని పలు అభివద్ధి కార్యక్రమాలు, రాజకీయ అంశాలపై పయ్యావుల కేశవ్‌తో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ చర్చించారు. టిడిపి జిల్లా రథసారథులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వానికి అనుగుణంగా ప్రజలకు సేవలు అందించి మంచి పేరు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, సింగమనేని రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

ప్రజాశక్తి-శింగనమల

శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మూడు అంగన్వాడీ కార్యకర్తలు, ఏడు హెల్పర్లు పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ చల్లా లలితమ్మ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలోని శింగనమల, గార్లదిన్నె, బుక్కరాయసముద్రం మండలాల పరిధిలోని ఆంగన్వాడీ కార్యకర్త పోస్టులు మూడు ఖాళీలు ఉన్నాయన్నారు. కల్లూరు-2 (జనరల్), కల్లూరు ఆర్ఎస్-1 (ఎస్టీ), బొమ్మలాటపల్లి-2 (జనరల్) ఖాళీలు ఉన్నాయన్నారు. హెల్పర్ పోస్టులు శింగనమల-3 (బిసి-ఎ), చిన్నజలాలపురం-2 (ఎస్సీ-గ్రూప్-2), రోటరీపురం-1 (జనరల్), బుక్కరాయసముద్రం-1 (బిసి-ఇ), గుజ్జుల సరళాదేవి నగర్ (బీసీ-బీ), చెన్నరాయనిపల్లి (ఎస్టీ), కల్లూరు ఆర్ఎస్-1 (జనరల్ ఈడబ్ల్యూఎస్) ఖాళీలు ఉన్నాయన్నారు. అర్హులైన వారు ఈనెల 24 నుంచి 31వతేదీలోపు శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సిడిపిఒ తెలిపారు.

యల్లనూరు : మండల కేంద్రంలోని యల్లనూరు 1, చిలమకూరు, చింతకాయమంద కేంద్రాల్లో అంగన్వాడీ హెల్పర్ పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఒ భారతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యల్లనూరు 1 కేంద్రానికి జనరల్ కేటగిరి, చిలమకూరు కేంద్రానికి బిసి-బి, చింతకాయమంద ఒసి కేటగిరికి కేటాయించినట్లు తెలిపారు. అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

పోక్సో చట్టంపై అవగాహన

ప్రజాశక్తి-ఆత్మకూరు

ప్రస్తుత సమాజంలో నానాటికి పెరుగుతున్న సైబర్‌నేరాలు, మహిళలు ఎదుర్కొంటున్న అఘాయిత్యాలతోపాటు పోక్సో చట్టంపై మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ హైస్కూల్‌లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ లక్ష్మణరావు, టిఎస్ఐ సాయికుమార్ మాట్లాడుతూ సైబర్ నేరాలపై విద్యార్థులు పూర్తిగా అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు శక్తియాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని, అత్యవసరమైన పరిస్థితుల్లో వినియోగించుకోవాలని సూచించారు.

మాట్లాడుతున్న ఎస్ఐ లక్ష్మణరావు

జాతీయ రైతు దినోత్సవం

ప్రజాశక్తి-నార్పల

మండలంలోని బి.పప్పూరు గ్రామంలో రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సమన్వయకర్త ఎస్ఎన్ మల్లీశ్వరి అధ్యక్షతన జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లీశ్వరి జాతీయ రైతు దినోత్సవ ముఖ్య ఉద్దేశాలను వివరించారు. దేశ ఐదవ ప్రధానమంత్రి చౌదరి చరణ్‌సింగ్ జ్ఞాపకార్థం జయంతిని పురస్కరించుకుని రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కెవికెలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, సదుపాయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త సుధారాణి, సస్యరక్షణ శాస్త్రవేత్త కిషోర్‌రెడ్డి, సస్య ఉత్పత్తి శాస్త్రవేత్త శశికళ, సాయికుమార్, సాయివిష్ణు, సీనియర్ అగ్రోనమిస్ట్ వెంకటేష్, మండల వ్యవసాయ అధికారి చెన్న వీరస్వామి, ఉపాధి హామీ ఎపిఒ రమేష్, దాదాపు 200 మంది రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రెడ్డిపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో సమన్వయకర్త ఎస్ఎన్ మల్లీశ్వరి

బెలుగుప్ప : ప్రపంచానికి ఆహారాన్ని అందిస్తున్న రైతులు సమాజానికి వెన్నెముక అని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత సిరిపురం నాగరాజు, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సన్‌రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రైతుల జీవన విధానం, మహిళా రైతుల వేషధారణలతో చిన్నారులు అలరించారు. అలాగే వ్యవసాయం, రైతు కష్టాల గురించి చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు నాగభూషణ, తిప్పేస్వామి, ఉపాధ్యాయులు సంధ్య భారతి, శైలజ, మమత, నాగవేణి, రషీద, నవీన, మాలశ్రీ, అంజలి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బెలుగుప్పలో రైతు నాటికను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఉత్తమ అధికారులను సన్మానిస్తున్న దృశ్యం

ఉత్తమ ఎడిఎలకు సన్మానం

ప్రజాశక్తి-అనంతపురం

జైకిసాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం నిర్వహించిన జాతీయ రైతు దినోత్సవంలో ఉత్తమ ఎడిఎను ఘనంగా సత్కరించారు. ఇందులో భాగంగా ఉత్తమ వ్యవసాయ అధికారులు రాకేష్‌నాయక్, వంశీ తదితరులు, ఉత్తమ సహాయ సంచాలకులు అనంతపురం డివిజన్ ఎడిఎ అల్తాఫ్ అలీఖాన్, ఉరవకొండ ఎడిఎ సత్యనారాయణ, కదిరి వ్యవసాయ డివిజన్ ఎడిఎ సనావల్లా, ఉత్తమ రైతులుగా శివపురం విజయభాస్కర్‌రెడ్డి, మహిళా రైతు పద్మావతి, అక్కులప్ప, ఉరవకొండ వాల్మీకి శ్రీనన్నను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జైకిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు నాగమల్లి ఓబులేసు, జిల్లా వ్యవసాయ అధికారి యు ఉమామహేశ్వరమ్మ, శాస్త్రవేత్తలు పాల్గొన్నారు.

కురుబల సంక్షేమానికి చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్రవ్యాప్తంగా కురుబల సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర కురుబ వెల్ఫేర్, డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కరేగౌడ్ర మంజునాథ్‌గౌడ్ కోరారు. మంగళవారం విజయవాడలోని బీసీ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర కురుబ కార్పొరేషన్ పాలకవర్గ సమావేశంలో కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్పకు విన్నవించారు. ఈ సందర్భంగా మంజునాథగౌడ్ మాట్లాడుతూ కురుబ సమాజ సంక్షేమమే లక్ష్యంగా గొర్రెలకాపరులకు 50ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ పెన్షన్, 50శాతం సబ్సిడీతో రుణం మంజూరు చేయాలన్నారు. కురుబలకు అమరావతిలో కమ్యూనిటీ భవన్ ఏర్పాటు చేయాలని కోరారు. బీరప్ప గుడి అర్చకులు, గొరవయ్యలకు గౌరవ వేతనం చెల్లించాలని విన్నవించారు. ఇందుకు స్పందించి వారు ఇందులో సాధ్యాసాధ్యాలను పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

ఛైర్మన్ దేవేంద్రప్పతో మాట్లాడుతున్న మంజునాథ్‌గౌడ్

విద్యార్థినులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డిస్తున్న జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి వెంకటరమణ నాయక్

జూనియర్ కళాశాల తనిఖీ

ప్రజాశక్తి-నార్పల

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి వెంకటరమణ నాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా సంకల్ప 2025-26, 50 రోజుల కార్యక్రమంపై విద్యార్థులతో ఆరాతీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కష్టపడి మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించాలన్నారు. జిల్లాలో నార్పల కళాశాలకు మంచిపేరు ఉందన్నారు. ఆ పేరును కొనసాగించాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని నాణ్యతాగా, శుచి, శుభ్రతతో అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బాలప్ప, అధ్యాపకులు కళాశాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థికసాయం

ప్రజాశక్తి-శెట్టూరు

క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న దొడగట్ట గ్రామానికి చెందిన మోహన్‌కు ఇన్ఫినిటీ ట్రస్టు వ్యవస్థాపకులు బద్దేనాయక్ మంగళవారం రూ.15వేలు ఆర్థికసాయం అందించారు. మోహన్ చాలా రోజులుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నాడు. విషయాన్ని గ్రామస్తులతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు రాజగోపాల్ కలిసి ఇన్ఫినిటీ ట్రస్టు వ్యవస్థాపకులు బద్దేనాయక్‌కు సమాచారం అందించారు. ఇందుకు స్పందించిన ఆయన ఆర్థికసాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘం తాలూకా అధ్యక్షులు రాజగోపాల్, ట్రస్టు సభ్యులు తిప్పేస్వామి, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందిస్తున్న బద్దేనాయక్

రాచేపల్లి పంచాయతీలో మార్పులొద్దు

ప్రజాశక్తి-శింగనమల

రాచేపల్లి గ్రామ పంచాయతీలో ఉన్న నాలుగు గ్రామాలను కలసికట్టుగా ఉంచి యథావిధిగా కొనసాగించాలని పంచాయతీ ప్రజలు కోరారు. ఈమేరకు మంగళవారం రాచేపల్లిలో పంచాయతీ విభజనపై గ్రామసభ ఏర్పాటు చేసి అభిప్రాయసేకరణ చేపట్టారు. ఇందులో భాగంగా అలంకరాయునిపేట, ఇరువెందుల, చీలేపల్లి గ్రామాలను కలిపి అలంకరాయునిపేట గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఎంపిడిఒ భాస్కర్, పిఆర్ అండ్ ఆర్‌డి ఇఇ విజయ్‌కుమార్, తదితరులు ప్రవేశపెట్టిన తీర్మానాన్ని రాచేపల్లి పంచాయతీ వార్డు సభ్యులు, ప్రజలు ఏకగ్రీవంగా వ్యతిరేకించారు. ఉన్నతాధికారులు స్పందించి రాచేపల్లి పంచాయతీని యథాతథంగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాషా, నాయకులు అనిల్, రమేష్, సుంకన్న, శ్రీరాములు, గంగన్న, ఎస్ఎఫ్ఐ సూర్యప్రతాప్, ప్రసాద్, ఉపసర్పంచు గంగిరెడ్డి, విజయ్, విజయ్‌మోహన్, అశోక్, ఓబులేసు, నవీన్, మధు, నారాయణస్వామి, వీరాంజనేయులు, లక్ష్మీదేవి, నాగవేణి, సుంకప్ప, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఒ భాస్కర్

కాండం తొలుచు పురుగు నివారణకు చర్యలు

ప్రజాశక్తి-అనంతపురం

మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు నివారణకు రైతులు 4జీ గుళికలు వాడాలని మండల వ్యవసాయ అధికారి ఎ.వెంకటకుమార్ సూచించారు. మంగళవారం ఆలమూరు, కట్టకిందపల్లి గ్రామాల్లో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కార్యక్రమంలో మొక్కజొన్న పంట సాగులో యాజమాన్యం పద్ధతులపైన రైతులకు వివరించారు. ముఖ్యంగాకాండం తొలుచు పురుగు వచ్చే అవకాశం ఉన్నందున నివారణకు 4జి గుళికలు సుడిలో వేయాలన్నారు.

మాట్లాడుతున్న ఎఒ వెంకటకుమార్

సాఫీగా మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-పామిడి

మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో మండల అధ్యక్షులు బోగాతి మురళీమోహన్‌రెడ్డి అధ్యక్షతన, ఎంపిడిఒ తేజోష్ణ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశం సాఫీగా సాగింది. ఈ సమావేశంలో రామగిరి ఎంపిటిసి మజ్జిగ రాజశేఖర్ మాట్లాడుతూ అనుంపల్లి వీఆర్వోగా ఇన్‌ఛార్జిని కాకుండా రెగ్యులర్ విఆర్‌ఒను నియమించాలని కోరారు. అదేవిధంగా రామగిరి, ఎగువతండా, దిగువతండాకు రెగ్యులర్ పంచాయతీ సెక్రటరీని నియమించాలన్నారు. ఒగా రామగిరి, ఎగువతండా, దిగువతండా వద్ద అనుమతి లేకుండా నడుస్తున్న సిమెంటు పెళ్లల మినీ పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలన్నారు. రామరాజుపల్లి సర్పంచు మాట్లాడుతూ గతంలో పిజిఆర్ఎస్‌లో ఇచ్చిన అర్జీలకు ఇంతవరకు పరిష్కారం చూపలేదన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి శాఖలవారీగా జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి మహేష్, ఎంపిడిఒ కార్యాలయ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అధికారులు

నేరాలు ఘోరాలు

వ్యక్తిపై హత్యాయత్నం

గుత్తి : మండలంలోని నేమతాబాదు గ్రామ శివార్లలో సుబ్బారెడ్డి అనే వ్యక్తిపై గుర్తు తెలియని వ్యక్తులు కొడవలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. పోలీసులు తెలిపిన వివరాలిలా మేరకు నేమతాబాదు గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి పని నిమిత్తం సోమవారం రాత్రి గుత్తికి వచ్చాడు. అనంతరం సుబ్బారెడ్డి గ్రామానికి వెళ్లడంతో గ్రామ శివార్లలో గుర్తు తెలియని వ్యక్తులు జీపుతో ఢీకొట్టారు. ద్విచక్ర వాహనంపై నుంచి ఎగిరి రోడ్డుపై పడగా గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు సుబ్బారెడ్డిపై కర్రలు, ఇనుపరాడ్లు, కొడవళ్లతో విచక్షణారహితంగా దాడి చేశారు. దాడిలో తీవ్ర గాయాలతో రక్తం మడుగులో పడి ఉన్న సుబ్బారెడ్డిని గమనించిన స్థానికులు, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే వారు సంఘటన స్థలానికి చేరుకుని సుబ్బారెడ్డిని చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్సలకు అనంతపురం తీసుకెళ్లారు. కాగా సుబ్బారెడ్డికి సమీప బంధువులతో గత కొన్నేళ్లుగా ఆస్తి గొడవలు ఉన్నాయని.. ఈ నేపథ్యంలోనే ప్రత్యర్థులు దాడి చేసినట్లు సమాచారం. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గాయపడిన సుబ్బారెడ్డి

బాలల సంరక్షణకు ప్రాధాన్యత

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

జిల్లాలో బాలల సంరక్షణ గృహాల్లో నివసిస్తున్న పిల్లల భద్రత, సంరక్షణ, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ హాలులో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జిల్లా బాలల సంరక్షణ గృహాల తనిఖీ బృందం సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాలోని తొమ్మిది బాలల వసతి గృహాల్లో పిల్లల ప్రస్తుత పరిస్థితులపై బృందం సభ్యుల ద్వారా జేసి వివరాలు తెలుసుకున్నారు. తనిఖీ బృందం వసతి గృహాలను సందర్శించే సమయంలో పిల్లల రక్షణ వ్యవస్థలపై క్షుణ్ణంగా పరిశీలించాలని జాయింట్ కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఇన్‌ఛార్జి ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగమల్లేశ్వరి, మిషన్ వాత్సల్య, మిషన్ శక్తి జిల్లా కోఆర్డినేటర్ గీతాబాయి, జిల్లా బాలల సంరక్షణ అధికారి మహేష్, జిల్లా బాలల సంక్షేమ సమితి ఛైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధి కల్పనే ధ్యేయం

కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్యే సింధూరరెడ్డి

ప్రజాశక్తి-కొత్తచెరువు

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం జాబ్‌మేళాలను నిర్వహిస్తోందని, ఇందులో నిరుద్యోగులు పాల్గొని ఉద్యోగాలు పొందాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కొత్తచెరువు శివసాయి డిగ్రీ కళాశాలలో మంగళవారం నాడు మెగా జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, ఎస్పీ సతీష్ బాబు, ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం యువతకు ఉద్యోగ కల్పనే లక్ష్యంగా ముందుకు సాగుతోందన్నారు. 20 లక్షల ఉద్యోగాలను అందించేలా అన్ని నియోజకవర్గాల్లో మెగా జాబ్‌మేళాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా సత్యసాయి జిల్లాలో ప్రతి నియోజవర్గంలో మూడు నెలలకు ఒకసారి నిరుద్యోగులకు ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. సత్యసాయి జిల్లాకు పలు పరిశ్రమలు త్వరలో వస్తున్నాయని, వీటి ద్వారా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలియజేశారు. ఉద్యోగం సాధించాలనే తపన, ధ్యాస, పట్టుదల, ప్రతి ఒక్కరిలో ఉండాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళా కార్యక్రమాలు నిర్వహించి పుట్టపర్తి నియోజకవర్గంలో నిరుద్యోగులందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలో ఉద్యోగ అవకాశాలకు కొదవ లేదన్నారు. జిల్లా వ్యాప్తంగా 3000 ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ ద్వారా జాబ్ మేళా నిర్వహిస్తున్నామన్నారు. జాబ్‌మేళాలో భాగంగా నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడానికి పలు కంపెనీలు ముందుకు వచ్చాయన్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలో ఉన్న నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎస్పీ సతీష్ బాబు మాట్లాడుతూ యువతీ యువకులు చెడు మార్గాల వైపు వెళ్లకుండా ఉద్యోగం అనే మంచి బాటను ఎంచుకోవాలని కోరారు. జీవితంలో ఉద్యోగం ప్రతి మనిషికి ఒక గౌరవమన్న విషయాన్ని గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాళహస్తి ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మీనారాయణ, వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ ఒలిపి శ్రీనివాసులు, స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ హరికృష్ణ, శివ సాయి డిగ్రీ కళాశాల అధినేత ఆదిశేషప్ప, ఏవో కావ్య, సీడ్‌క్యాప్ జేడియం సూర్యనారాయణ, కొత్తచెరువు మండల టిడిపి కన్వీనర్ రామకృష్ణ, సహకార సంఘం అధ్యక్షులు హరి ప్రసాద్, బీజేపీ నాయకులు ధర్మతేజ పాల్గొన్నారు.

జాబ్‌మేళాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

ముత్యాలచెరువు ఘటనపై పోలీసులు సీరియస్

గర్భిణిపై దాడి కేసులో నిందితుడు అరెస్టు - కదిరి రోడ్లపై తిప్పకుంటూ స్టేషన్‌కు తీసుకెళ్లిన పోలీసులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పుట్టిన రోజు వేడుక సందర్భంగా శ్రీ సత్యసాయి జిల్లా తనకల్లులో మండలం ముత్యాలచెరువు గ్రామంలో ఓ గర్భిణిపై దాడి జరిగిన ఘటనపై పోలీసులు స్పందించారు. గర్భిణిపై దాడి చేసి కడుపులో బిడ్డ కదలికలు లేకుండా అయ్యేందుకు కారణం అయిన నిందితున్ని అరెస్టు చేశారు. ఈ చర్యకు పాల్పడిన అతన్ని పోలీసులు కదిరి పట్టణంలో రోడ్లపై తిప్పుకుంటూ స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఇందుకు సంబంధించిన వివరాలను కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి రూరల్ పోలీస్ స్టేషన్లో సిఐ నాగేంద్ర, ఎస్ఐ గోపిలతో విలేకరులకు వెల్లడించారు. తనకల్లు మండలం ముత్యాలచెరువుపల్లి గ్రామంలో పుష్పాల సంధ్యారాణి, భర్త పుష్పాల గిరీష్ బాబులు నివసిస్తున్నారు. ప్రస్తుతం సంధ్యారాణి ఏడు నెలల గర్భిణి. వీరి ఇంటి వద్దనే పుష్పాల అజయ్ దేవ, ఆయన తండ్రి పుష్పాల అంజినప్పలు ఉంటున్నారు. ఈ నెల 21వ తేదీన పుష్పాల అజయ్ దేవ, అతని తండ్రి అంజినప్ప వారి కుటుంబసభ్యులు జగన్ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకుని రాత్రి 7గంటల సమయంలో ఇంటి ముందర సిమెంట్ రోడ్డుపై కేక్‌ను కట్ చేశారు. సిమెంట్ రోడ్డుపై పెద్ద ఎత్తున టపాసులు పేల్చారు. టపాసులు పెద్దఎత్తున శబ్దం రావడంతో గర్భిణి అయిన సంధ్యారాణి రోడ్డు మీదకు వచ్చింది. తాను గర్భిణిని అని టపాసులు పేల్చవద్దని వారికి చెప్పింది. ఈ సమయంలో పుష్పాల అజయ్ దేవ, అంజినప్పలు ఆమెతో గొడవకు దిగారు. పుష్పాల అజయ్‌దేవ తన ఇంట్లో ఉన్న కట్టెను తీసుకుని వచ్చి సంధ్యారాణిపై దాడికి ప్రయత్నించగా ఆమె తప్పించుకుంది. వెంటనే అజయ్ దేవ తన చేతులతో సంధ్యారాణి గొంతు పట్టుకుని గోడకు నెట్టేశాడు. సంధ్యారాణి కడుపు మీద కాలితో బలంగా తన్నాడు. తీవ్ర గాయంతో ఆమె కిందపడిపోయింది. అనంతరం అజయ్ దేవ తన తండ్రి అంజినప్పతో కలిసి అక్కడి నుంచి పారిపోయారు. ఈ ఘటనపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనకల్లు పోలీసులు కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా మంగళవారం నాడు నిందితుడు అజయ్‌దేవ్‌ను తనకల్లు మండలం నేషనల్ హైవే కదిరి-మదనపల్లి బిటి రోడ్డు వద్ద అరెస్టు చేశారు. అరెస్టు అనంతరం నిందితున్ని కదిరి పట్టణంలో రోడ్లపై నడిపించుకుని స్టేషన్ వరకు తీసుకెళ్లారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరిస్తామంటూ డీఎస్పీ శివనారాయణస్వామి తెలియజేశారు. ఇదే కేసులో మిగిలిన నలుగురు నిందితులను త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు.

నిందితుడు అజయ్‌దేవ్‌ను రోడ్డుపై నడిపించుకుని తీసుకెళ్తున్న పోలీసులు

చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ అక్రమాలపై ఏసీబీ తనిఖీలు

ఏకకాలంలో అనంతపురం, చిలమత్తూరులో దాడులు

రిజిస్ట్రార్, ప్రయివేటు వ్యక్తి ఇంట్లో పత్రాలు స్వాధీనం

ప్రజాశక్తి - చిలమత్తూరు

శ్రీసత్యసాయి జిల్లా చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన రిజిస్ట్రేషన్లలో పెద్దఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయని ఇటీవల విమర్శలు వ్యక్తం అయ్యాయి. ఈ కార్యాలయంపై గత నెలలో ఎసిబి అధికారులు దాడులు నిర్వహించారు. కార్యాలయం పరిధిలో జరిగిన రిజిస్ట్రేషన్ల పూర్తి వివరాలను ఏసీబీ అధికారులు సేకరించి ఉన్నతాధికారులు, ప్రభుత్వానికి నివేదించారు. ఆ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం అక్రమ రిజిస్ట్రేషన్లకు కారణం అంటూ సబ్‌రిజిస్ట్రార్ ప్రసాద్‌బాబుపై కేసు నమోదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ మేరకు ఆయనపై ఎసీబీ అధికారులు కేసు నమోదు చేశారు. ఇదే కేసును దర్యాప్తు చేస్తున్న క్రమంలో సోమవారం నాడు మరోమారు ఎసీబీ తనిఖీలు చేపట్టింది. ఏకకాలంలో అనంతపురం, చిలమత్తూరులో తనిఖీలను చేపట్టింది. అనంతపురం నగరం రాజహంస గోల్డెన్ హోమ్స్‌లో ఉన్న మాజీ చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ ప్రసాద్‌బాబు నివాసంలో ఏసీబీ డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో సోదాలు నిర్వహించి కీలక డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఇదే సమయంలో చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో అనధికారికంగా వ్యవహరిస్తున్న ప్రయివేటు వ్యక్తి సోమశేఖర్‌పై ఇంట్లో కోర్టు ఉత్తర్వుల మేరకు ఎసీబీ అధికారి జయమ్మ ఆధ్వర్యంలో తనిఖీలు చేశారు. సోమశేఖర్ ఇంట్లో పలు పత్రాలను అధికారులు తీసుకుని వెళ్లారు. చిలమత్తూరు సబ్‌రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగిన అక్రమాలపై లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు ఎసీబీ అధికారులు మీడియాకు తెలిపారు.

వివరాలు వెల్లడిస్తున్న ఏసీబీ అధికారి జయమ్మ

గ్రామాల అభివృద్ధికి చర్యలు

ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

ప్రజాశక్తి-బుక్కపట్నం

పుట్టపర్తి నియోజకవర్గంలో గ్రామాలన్నింటికీ తారు రోడ్డు సదుపాయం ఏర్పాటు చేసి, సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం నాడు మండల పరిషత్ సాధారణ సభ్య సమావేశం నిర్వమించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పాల్గొని మాట్లాడారు. అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు తప్పనిసరిగా అందాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించే బాధ్యతను ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు తీసుకోవాలని కోరారు. పీఎం సూర్య ఘర్‌తో విద్యుత్ ఆదా పొందాలని సూచించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మల్బరీ సాగుతో కేవలం 23 రోజుల్లో లక్ష రూపాయిగా రైతుకు ఆదాయం లభిస్తుందని అలాంటి పంటల వైపు రైతులు దృష్టి సారించాలని తెలిపారు. మండలంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి రైతాంగానికి దోహదపడే విధంగా పనిచేయాలనీ సూచించారు. గత నవంబర్ మాసంలో జరిగిన సత్యసాయి బాబా 100వ జయంతి వేడుకల సందర్భంగా రహదారుల అభివృద్ధి కోసం రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లిన మరుక్షణమే స్పందించి పుట్టపర్తి నియోజకవర్గానికి ప్రత్యేకంగా రూ.33.83 కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో గుంతలు లేని రహదారుల నిర్మాణమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తున్నట్లు తెలియజేశారు. సిద్ధరాంపురంలో శ్మశాన వాటికకు స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. బుక్కపట్నం మండల కేంద్రంలో కొన్నిచోట్ల సిసి రోడ్లు కావాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మలిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసులు, రాష్ట్ర డైరెక్టర్లు శ్రీనివాసులు, సాకే యశోద, ఎంపీపీ శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత, మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచి నాగలక్ష్మి రాజు, తహశీల్దార్ నరసింహులు, ఏపీవో శ్రీనివాస్ రెడ్డి, నాయకులు గంగాధర్, జంగం వెంకట్రాముడు, మాజీ ఎంపీపీ బాలు, సయ్యద్ బాషా, లావణ్య గౌడ్ పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

గోడౌన్‌లో బియ్యం కోత

ప్రజాశక్తి-నంబులపూలకుంట

మండలానికి సంబంధించిన బియ్యం గోడౌన్ గాండ్లపెంటలో ఉంది. ఇక్కడి నుంచి ప్రతి నెలా రేషన్ షాపులకు బియ్యం సరఫరా అవుతుంది. అయితే గోడౌన్‌లో ఓ ప్రయివేటు వ్యక్తి ప్రతి 50 కిలోల ప్యాకెట్‌పై మూడు కిలోలు తీసుకుని సరఫరా చేస్తున్నారు. దీంతో డీలర్లకు రేషన్‌లో కోత పడుతోంది. డీలర్లు తక్కువ తూకంపై ప్రశ్నిస్తే సంబంధిత ప్రయివేటు వ్యక్తి పొంతనలేని సమాధానం చెబుతున్నారు. డీలర్లు ఈ కోతను తగ్గించుకునేందుకు లబ్ధిదారులకు తూకాల్లో తక్కువ ఇస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తక్కువ తూకాలపై జిల్లా విజిలెన్స్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని డీలర్లు, ప్రజలు కోరుతున్నారు.

నేడు ప్రభుత్వ ఉద్యోగుల తాలూకా సంఘం ఎన్నిక

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

మండల పరిధిలోని ఎన్ఎస్.గేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రభుత్వ ఉద్యోగుల సంఘం తాలూకా అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి తెలిపారు. చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికలో పాల్గొనవచ్చుని తెలిపారు. గెజిటెడ్ క్యాడర్ నుంచి ఆఫీస్ సబార్డినేట్ ఉద్యోగులందరూ ఇందులో పాల్గొనేందుకు అర్హులన్నారు. ఎన్నికల అధికారిగా మురళి, అసిస్టెంట్ అధికారిగా భాస్కర్ రెడ్డి, ఎన్నికల అబ్జర్వర్‌గా ఓబులేసు వ్యవరిస్తారన్నారు.

మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించాలి

కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్

సదస్సులో ప్రసంగిస్తున్న కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

మహిళల విన్నూత్న కార్యక్రమాలతో వ్యాపార వేత్తలుగా రాణించాలని కలెక్టర్ ఏ.శ్యామ్‌ప్రసాద్ మహిళా సంఘం సభ్యులకు సూచించారు. పుట్టపర్తి సాయి ఆరామంలో శ్రీ సత్యసాయి జిల్లా సమాఖ్య 4వ వార్షిక మహాజన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘాల ద్వారా రైతు ఉత్పత్తిదారుల సంస్థలను మరింతగా ఏర్పాటు చేయాలన్నారు. ఉమ్మడి కొనుగోళ్లు, ఉమ్మడి అమ్మకాలు, ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన ద్వారా వ్యాపార వృద్ధి సాధించాలని సూచించారు. జీవనోపాధి రంగంలో బయోచార్, సూర్య ఘర్ (సోలార్ ఎనర్జీ), బయో వెస్ట్ నిర్వహణ, వక్క చెట్లతో ప్లేట్లు తదితర వస్తువుల తయారీ, జూట్ ఉత్పత్తులు వంటి విన్నూత్న కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరూ చదువు నేర్చుకుని సమాజంలో చెడుపై మంచి కోసం ముందుండాలని పిలుపునిచ్చారు. మహిళా సంఘాల అభివృద్ధికి జిల్లా యంత్రాంగం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని భరోసా ఇచ్చారు. డీఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ నరసయ్య మాట్లాడుతూ వినూత్న కార్యక్రమాల ద్వారా మహిళల జీవన ప్రమాణాల పెంపునకు కృషి చేస్తున్నామని తెలిపారు. పోషణ వనిత, వాణిజ్య వనిత, అక్షర వనిత వంటి కార్యక్రమాలను జిల్లా సమాఖ్య అనుమతితో ఈ సంవత్సరం ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సమత, డిపిఎంలు సత్యనారాయణ, రామమోహన్, అరుణ, స్త్రీనిధి ఎజిఎం హనుమేష్, ఈ కార్యక్రమంలో 32 మండల సమాఖ్య పదాధికారులు పాల్గొన్నారు.

అమడగూరు యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక

అధ్యక్షురాలు రజినీ

ప్రజాశక్తి-కదిరి టౌన్

అమడగూరు మండల యుటిఎఫ్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా రజనీ, షఫీఉల్లాను ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా కోశాధికారి డి.శ్రీనివాసులు, ఎన్నికల అధికారి వైవి.సుబ్బారెడ్డి తెలియజేశారు. ఎన్నికకు పరిశీలకులుగా జిల్లా సీనియర్ నాయకులు రమేష్ వ్యవహరించారు. అమడగూరు మండల మండల గౌరవ అధ్యక్షులుగా పి.ఉమాపతి, అధ్యక్షులుగా రజని, ఉపాధ్యక్షులుగా కె.రెడ్డి ప్రసాద్, కె.శ్రీవాణి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.షఫీఉల్లా, కోశాధికారిగా ఎన్.ఖాజా వలి, జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మహల్ ఖాజాపీర్, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా టి.శ్రీనివాసులు, కార్యదర్శులుగా వేణుగోపాల్, రోజా, సాయి ప్రశాంతి, ప్రశాంత్, నరేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగుల మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలన్నారు. పదవ తరగతి వందరోజుల ప్రణాళికలో సెలవు దినాలను మినహాయించాలన్నారు. ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని, ఏకోపాధ్యాయ పాఠశాల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

గణేనాయక్ సమాధి వద్ద నివాళులు అర్పిస్తున్న సిపిఎం, సిఐటియు నాయకులు

గణేనాయక్ ఆశయాలను కొనసాగిద్దాం

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు జి.ఓబులు

ప్రజాశక్తి గోరంట్ల

గణేనాయక్ ఆశయాలను కొనసాగిద్దామని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో ఆయన మంగళవారం గోరంట్ల మండలం కరావులపల్లి తండాలో మాజీ కార్మిక సంఘం నాయకులు గణే నాయక్ సమాధికి నివాళి అర్పించారు ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ గణే నాయక్ పేద బడుగు బలహీన వర్గాలు, కార్మికుల కోసం పీడిత ప్రజల కోసం పోరాటాలు చేశారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిద్దామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి లక్ష్మి నారయణ, జిల్లా కార్యదర్శి పైపల్లి గంగధర్, బాబా, ముత్యాలు, కుళ్లాయప్ప, రఫీ, కమల్ భాషా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరంగి ప్రవీణ్ కుమార్, జిల్లా సహయ కార్యదర్శి గంగధర్, జిల్లా కమిటీ సభ్యురాలు స్వర్ణలత, ముత్యాలు, నంజుండప్ప తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయంలోనే సంతృప్తి

ఎమ్మెల్యే పరిటాల సునీత

ప్రజాశక్తి-రామగిరి

వ్యవసాయంలో ఉన్న సంతృప్తి మరే రంగంలోనూ లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పేర్కొన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రామగిరి మండలం వెంకటాపురంలోని వ్యవసాయ క్షేత్రాన్ని మంగళవారం సందర్శించారు. ఉదయం 7గంటలకే చలిలో వ్యవసాయ క్షేత్రానికి వెళ్లారు. అప్పుడే పనుల్లోకి వస్తున్న వ్యవసాయ కూలీలను ఆప్యాయంగా పలుకరించారు. వారితో మమేకమై వివిధ రకాల పంటల సాగును పరిశీలించారు. వేరుశనగ, పచ్చిమిర్చి, చీనీ, టమోటా, వంకాయ, సొరకాయ, ముల్లంగి, బంతి పూల సాగు, దిగుబడిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు, కోట్ల మంది ప్రజల జీవనానికి రైతే వెన్నెముక అన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతో సహకారం అందిస్తోందన్నారు. అన్నదాత సుఖీభవతో పాటు డ్రిప్పు, స్ప్రింక్లర్లు, విత్తన రాయితీలు అందిస్తున్నట్లు చెప్పారు. మొదటి నుంచి తమది వ్యవసాయ కుటుంబం అని.. రాజకీయాల్లోకి రాకముందు ప్రతి రోజు పొలాల్లో సమయం గడిపేవారమని గుర్తు చేసుకున్నారు. వ్యవసాయంలో ఉన్న ఆనందం మరెందులో లేదన్నారు.

రాష్ట్రస్థాయి గోల్‌షాట్‌బాల్‌లో బ్లూమూన్ విద్యార్థుల ప్రతిభ

ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో బ్లూమూన్ పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

రాష్ట్రస్థాయి గోల్‌షాట్ బాల్ పోటీల్లో కదిరి బ్లూమూన్ విద్యార్థులు సత్తాచాటారు. బ్లూమూన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు ఈ నెల 20 నుంచి 22వ తేదీల వరకు గుంతకల్ పట్టణం మాంటిస్సోరి స్కూల్ ప్రాంగణంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి 3వ ఆంధ్రప్రదేశ్ గోల్ షాట్‌బాల్ పోటీల్లో ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టు తరపున పాల్గొన్నారు. ఇందులో అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానాన్ని సాధించారు. గెలుపొందిన విద్యార్థులను బ్లూమూన్ విద్యాసంస్థల అధినేత ఎం. శివశంకర్ అభినందించారు. గోల్ షాట్ బాల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా జనరల్ సెక్రటరీ రాజేంద్రనాథ్, ఆంధ్రప్రదేశ్ గోల్ షాట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ మనోహర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.సురేంద్ర రెడ్డి, ఇన్‌ఛార్జి సి.మాధవరెడ్డి చేతులమీద ప్రశంసాపత్రాలు, పతకాలను అందజేశారు. జాతీయ స్థాయి గోల్ షాట్ బాల్ పోటీల్లో కూడా బ్లూమూన్ విద్యార్థులు పాల్గొని మరింత మెరుగైన ఫలితాలు సాధిస్తారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు జి.రామాంజుల రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అందుకు తగ్గట్టుగా శిక్షణ ఇస్తామని తెలియజేశారు.

గాజుకుంటపల్లిలో పశువైద్య శిబిరం

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

మండల పరిధిలోని గాజుకుంట్లపల్లి గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్, జిల్లా పశు గణాభివృద్ధి సంఘం కార్యనిర్వహణ అధికారి డాక్టర్ వెంకటేష్, పశు సంవర్ధక శాఖ పశు వైద్యాధికారి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ శిబిరంలో పశువులకు చికిత్సలు అందించారు. ఏడాదికి ఒక దూడ పుట్టాలంటే పాడి పసుపు ఈనిన 45 రోజుల్లోపు ఎద సూది వేయించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బాబాఫకద్దీన్, బీజేపీ మండల అధ్యక్షుడు వీరాంజనేయులు, పశు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వైకుంఠ ఏకాదశికి ఏర్పాట్లు

ప్రజాశక్తి-మడకశిర రూరల్

మండల పరిధిలోని నీలకంఠాపురం గ్రామంలో వెలసిన నీలకంఠేశ్వర దేవస్థానంలో ఈనెల 30వ తేదీ మంగళవారం నిర్వహించే వైకుంఠ ఏకాదశి ఉత్తర ద్వార దర్శనం సంబంధించిన కరపత్రాలను ఆలయ కమిటీ ఛైర్మన్, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరా రెడ్డి, కొత్తపాలెం శ్రీ వెంకటేశ్వర ఆలయం కమిటీ ఛైర్మన్ గోవిందరాజులు విడుదల చేశారు. నీలకంఠాపురం దేవస్థానం వద్ద రెండు ఆలయాలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మానంద రెడ్డి, బాల రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, బ్యాంక్ రంగప్ప పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న రఘువీరారెడ్డి

ప్రజాశక్తి
www.prajasakti.com

అవినీతి కోసమే అంచనాలకు మించి టెండర్లు ఆమోదం

చైర్మన్‌కు డీసెంట్ నోటీసు ఇస్తున్న వైస్ చైర్మన్లు, వైసిపి కౌన్సిలర్లు

సమావేశంలో మాట్లాడుతున్న కౌన్సిల్ ప్రతి పక్ష నేత ఆసిఫ్

కౌన్సిల్‌మీట్‌లో వైసిపి కౌన్సిలర్లు
పీఏబీఆర్, గొల్లపల్లి నీటి పథకాలపై కౌన్సిల్‌లో చర్చ

ప్రజాశక్తి-హిందూపురం

అవినీతి కోసమే అంచనాలకు మించి టెండర్లను ఆమోదించారని కౌన్సిల్ ప్రతిపక్ష నేత ఆసిఫ్ ఆరోపించారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు 18 అంశాలతో కూడిన అజెండాను కౌన్సిల్ దష్టికి తీసుకువచ్చారు. తొలత పట్టణ అభివృద్ధి కోసం ఎస్ డి ఎఫ్ కింద రూ 92.50 కోట్లు స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీసుకురావడంపై కౌన్సిల్ తరపున చైర్మన్ రమేష్ కుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం ప్రవేశపెట్టారు. అయితే కౌన్సిల్ ప్రతిపక్ష నేత ఆసిఫ్ మాట్లాడుతూ అభివృద్ధికి తాము అడ్డు కాదని, మొదటిసారి టెండర్ ఖరారు చేయకుండా రెండవసారి టెండర్ పిలిచి అంచనాలు కన్నా 4. 95 శాతం అధికంగా కోడ్ చేసిన వారికి టెండర్ ఖరారు చేయాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. దీని ద్వారా పురపాలక సంఘానికి రూ. 4 కోట్లు భారం పడుతుందన్నారు. ఈ నిధులు ఉంటే పట్టణం మరింత అభివృద్ధి జరిగేదని అన్నారు. ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జున మాట్లాడుతూ టెండర్ ప్రక్రియ మొత్తం ఈఎన్‌సి వారు చూశారని, పూర్తి పారదర్శకతతో వ్యవహరించారని వివరించారు. మొదటిసారి టెండర్ లో పాల్గొనడానికి కాంట్రాక్టర్లు ఆసక్తి కనపరచలేదని, అందువల్లే రెండవసారి టెండర్ పిలవడం జరిగిందని అన్నారు. బాలకృష్ణ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయడానికి కాంట్రాక్టర్లు కరువయ్యారా అని ఆసిఫ్ ఎద్దేవా చేశారు. ప్రీ ప్లాన్ గా ప్రజాధనాన్ని దోచుకోవడం కోసమే ప్రక్రియను ప్రారంభించారని ఆసిఫ్ ఆరోపించారు. దీంతో కొద్దిసేపు సభ్యుల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది. ఆసియా ఖండంలోనే ఎక్కడా లేని విధంగా రూ 650 కోట్లు ఖర్చు చేసి పీఏబీఆర్ ద్వారా హిందూపురానికి నీటిని నాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకొచ్చారని . ఆయన పేరును తొలగించాలని సమస్య లేకున్నా సమస్యను సృష్టించి అమృత్ పథకం కింద వచ్చిన నిధులను దారి మళ్లించి గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకురావడానికి అంచనాలకు మించి ఖర్చు చేయడంతో పురపాలక సంఘంపై రూ. 100 కోట్లకు పైగా భారం పడిందని ఆసిఫ్ విమర్శించారు. ఈ విషయంలో సభ్యులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకున్నారు. అనంతరం అజండా పై చర్చ జరిపారు. 14 అంశంలో ఉన్న మున్సిపల్ వాణిజ్య భవనాల గదుల బహిరంగ వేలంలో అవినీతి జరిగిందని ఆరోపిస్తు మున్సిపల్ వైస్ చైర్మన్లు జబివుల్లా, బలరామిరెడ్డితో పాటు వైసిపి కౌన్సిలర్లు డీసెంట్ ప్రకటించి, నోటీసును చైర్మన్ కు అందించారు. ఇది అంశంపై రోషన్ అలీ ఇచ్చిన డీసెంట్ నోటీసులో అధికారులు, పాలకులు కలిసి అవినీతి పాల్పడ్డారని ఆరోపిస్తూ రాశారు. దీంతో కమిషనర్ తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. నోటీసులో తీవ్ర పదజాలంతో దూషించడాన్ని తప్పు పట్టారు. దీనిని ఖండిస్తూ అధికారులందరూ సమావేశాన్ని బహిష్కరిస్తామని అన్నారు. దీనికి అధికారపక్షం సైతం అధికారులకు మద్దతు తెలిపారు. చివరకు కౌన్సిల్ ప్రతిపక్ష నేత ఆసిఫ్ తోపాటు కౌన్సిలర్ క్షమాపణలు కోరడంతో వివాదం సద్దుమణిగింది. వివాదాల నడుమ అజెండాలోని అంశాలను ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లతో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

వృద్ధుడి హత్య

ప్రజాశక్తి - కొత్తచెరువు

మండల పరిధిలోని పోతులకుంట గ్రామానికి చెందిన గద్దె వెంకటరెడ్డి (80) మంగళవారం హత్యకు గురయ్యాడు.. మంగళవారం ఉదయం పది గంటల సమయంలో తమ పొలం వద్దకు వెళుతున్నానని కుటుంబ సభ్యులకు చెప్పి వెళ్లిన వెంకటరెడ్డి సాయంకాలం నాలుగు గంటలైనా ఇంటికి రాకపోవడంతో అతనికి కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా సెల్ స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో వారు పొలం వద్దకు వెళ్లారు. అక్కడ మృతిచెంది ఉన్నాడు. మెడకు తాడు బిగించి హత్య చేశారని కుటుంబసభ్యులు ఆరోపించారుఈయన ఆస్తులు విషయంలోనూ భూవివాదాలలోనూ కోర్టులలో కేసులు వేసి కొన్ని సంవత్సరాలుగా తిరుగుతున్నారని ఈయనపై ఎవరో కక్ష సాధింపుతోనే హత్య చేసినట్లు తెలుస్తోంది. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ మారుతి శంకర్ తెలిపారు.

మామిడి తోటకు నిప్పు

ప్రజాశక్తి-హిందూపురం

వైసిపి బూత్ కమిటీ విభాగం జిల్లా అధ్యక్షులు వాల్మీకి లోకేష్ కు చెందిన మామిడి తోటకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. హిందూపురం రూరల్ మండలం కొటిపిలో లోకేష్ తనకు చెందిన భూమిలో మామిడి తోటను సాగు చేస్తుండగా గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. దీంతో తోటలో ఉన్న 186 మామిడి చెట్లు పూర్తిగా కాలిపోయాయి. తన పై రాజకీయంగా అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెట్టడమే కాకుండా, భౌతిక దాడి చేయడమే కాకుండా, తనకు సంబంధించిన పచ్చని చెట్లను కూడా వదలడం లేదని లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ నిర్వహించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వైసిపి నాయకులు డిమాండ్ చేశారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని బాలయేసు పాఠశాలలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో పాల్గొని చేసిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. అదేవిధంగా కరాటే మాస్టర్ రామచంద్ర కరాటేలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ అవార్డును సాధించడం పట్ల పాఠశాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ బలరామిరెడ్డి ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.

గ్రామసభ

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మండలంలోని మర్తాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచి శివారెడ్డి అధ్యక్షతన మంగళవారం గ్రామ సభ నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామీణ ప్రజలకు సమర్థవంతమైన పాలనను దగ్గరగా తీసుకురావడమే ఈ ప్రచారం యొక్క ప్రాథమిక లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్దార్ నారాయణస్వామి ,డిప్యూటీ ఎంపీడీవో మంజుల, హౌసింగ్ ఏఈ సుదర్శన్, ఏపీవో గోపాల్, కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రామగిరి

జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో వ్యవసాయ క్షేత్రాన్ని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మంగళవారం సందర్శించారు. వివిధ రకాల పంటల సాగును పరిశీలించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు, కోట్ల మంది ప్రజల జీవనానికి రైతే వెన్నెముక అన్నారు.అటువంటి అన్నదాత సంక్షేమం, హక్కులకోసం పాటుపడిన భారతదేశ 5వ ప్రధానమంత్రి, భారతదేశపు రైతుల విజేత గా గుర్తింపుపొందిన చౌదరి చరణ్ సింగ్ పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం డిసెంబరు 23వ తేదీన దేశవ్యాప్తంగా ఈ జాతీయ రైతు దినోత్సవం (కిసాన్ దివస్) జరుపుకుంటారని గుర్తు చేశారు.

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి - తాడిమర్రి

మండలంలోని పిన్నదరి గ్రామంలో మంగళవారం సింగపూర్ సత్యసాయి సేవా గ్రూప్ ఆధ్వర్యంలో ఆర్‌వో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని సింగపూర్‌కు చెందిన సత్యసాయి సేవా గ్రూప్ సభ్యుడు బ్రదర్ సెబాస్టియన్ హెూ కుటుంబ సభ్యులు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటివరకు పుట్టపర్తి పరిసర గ్రామాల్లో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ఈ ఏడాది పిన్నదరి గ్రామాన్ని ఎంపిక చేసి పాఠశాల విద్యార్థులు, గ్రామస్తుల తాగునీటి అవసరాల కోసం ఆర్‌వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశామని చెప్పారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన సేవా గ్రూప్ సభ్యులు విద్యార్థులతో కాసేపు ముచ్చటించి వారి అవసరాలను తెలుసుకున్నారు. విద్యార్థుల సౌకర్యార్థం ప్రతి విద్యార్థికి టిఫిన్ క్యారియర్లు, స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. అనంతరం పర్యావరణ పరిరక్షణకు తోడ్పడేలా గ్రామంలోని సుమారు 200 మంది గ్రామస్తులకు టెంకాయ చెట్ల మొక్కలను ఉచితంగా అందజేసి, వాటిని ఇంటి వద్ద నాటి పెంచాలని సూచించారు. అలాగే తాగునీటిని సులభంగా తీసుకెళ్లేందుకు దాదాపు 300 మంది గ్రామస్తులకు ఉచితంగా తాగునీటి క్యాన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి సురేష్, గోనుగుంట్ల హరి జగదీష్‌తో పాటు పిన్నదరి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్‌ప్లాంట్

అవార్డు గ్రహీతకు కలెక్టర్ సత్కారం

శివమ్మను సన్మానిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

భారతీయ ప్రాచీన సంప్రదాయ కళ అయిన తోలుబొమ్మల తయారీ కళకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం శ్రీసత్యసాయి జిల్లాకు గర్వకారణమని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్ అన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండలం నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల తయారీ కళాకారిణి డి.శివమ్మ డిసెంబర్ 9న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా జాతీయ శిల్ప గురు అవార్డును అందుకున్న విషయం తెలిసిందే. తోలుబొమ్మల తయారీలో ' శ్రీకృష్ణ చరిత ' ' విశ్వరూప హనుమాన్' అంశాలతో చేసిన కళాఖండాలకు గాను ఈ ప్రతిష్టాత్మక అవార్డుకు డి. శివమ్మ ఎంపికయ్యారు. ఈ అవార్డుతో పాటు ఆమెకు రూ.3.50 లక్షల నగదు, మెడల్ , ధ్రువీకరణ పత్రాన్ని రాష్ట్రపతి చేతుల మీదుగా అందజేశారు. ఈనేపథ్యంలో మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఏ. శ్యాం ప్రసాద్‌ను అవార్డు గ్రహీత డి. శివమ్మను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తోలుబొమ్మల వంటి ప్రాచీన కళను నిబద్ధతతో కొనసాగిస్తూ జాతీయ శిల్ప గురు అవార్డు అందుకోవడం జిల్లాకు ఎంతో గర్వకారణమన్నారు. ఇలాంటి సంప్రదాయ కళల అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తోలుబొమ్మల కళావృత్తిలో ఉన్నవారు డి. శివమ్మను స్ఫూర్తిగా తీసుకుని జిల్లాలో ఈ కళను మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. అవార్డు గ్రహీత డి. శివమ్మ మాట్లాడుతూ చిన్ననాటి నుంచే తోలుబొమ్మల కళను వృత్తిగా నమ్ముకుని జీవిస్తున్నామని, తమ కళకు కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో గుర్తింపు ఇచ్చి శిల్ప గురు అవార్డుతో సత్కరించటం గర్వంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు, జిల్లా కలెక్టర్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. భావితరాలకు ఈ ప్రాచీన కళను అందించడమే తన జీవిత లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో శివమ్మ కుమారుడు దళవాయి కుల్లాయప్ప తదితరులు పాల్గొన్నారు

వ్యవసాయంపై అవగాహన కల్పించాలి

రైతు దినోత్సవ వేడుకల్లో పాంచజన్య శ్రీనివాసులు

ప్రజాశక్తి- హిందూపురం

మనం తినే ఆహారాన్ని పండించే రైతు కనిపించే దేవుడని పాంచజన్య శ్రీనివాసులు అన్నారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్ హై స్కూల్ లో రైతన్నకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రైతుల వస్త్రధారణతో పాటు రైతులు పండించే ఆహార ధాన్యాలను, పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, వ్యవసాయానికి ఉపయోగించే పనిముట్ల ప్రదర్శనను పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన ప్రధానంగా నష్టపోయేది రైతన్నలే అన్నారు. పంట వేసినప్పటినుంచి రైతులు కంటికి రెప్పలా పంటను కాపాడుకొని మార్కెట్ కు తీసుకువస్తే గిట్టుబాటు ధర లేక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశం ఎంతో శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధి సాధించినా శాస్త్రవేత్తలు చంద్రమండలాన్ని అధిరోహించినా ప్రతి ఒక్కరికి తిండి అందించేది రైతే అన్నారు. ఇలాంటి రైతన్నలు రైతు కూలీలుగా మారిపోతున్నారని వాపోయారు. సమాజంలో ప్రతి ఒక్కరూ రైతన్నలను ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే రైతు అంటే ఎవరు, ఆ రైతులు పడే కష్టాల గురించి వివరించాలని పాఠశాలలో రైతు దినోత్సవాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇకపై విద్యార్థులను పంట పొలాలకు తీసుకువెళ్లి క్షేత్రస్థాయిలో వ్యవసాయంపై విద్యార్థులకు వివరించి, వ్యవసాయంపై అవగాహన కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ట్రెజరర్ నందకుమార్, హెచ్ఎం గాయత్రి, ఏఓ భాస్కర్, సూపరిటెండెంట్ విజయేంద్ర, ఈ హెచ్ఎంలు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తో పాటు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో పాఠశాల సిబ్బంది, తదితరులు

చట్టాలపై పాఠశాల స్థాయిలోనే అవగాహన కల్పించాలి : జేసీ

పోస్టర్లు విడుదల చేస్తున్న జేసీ, తదితరులు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

వినియోగదారుల హక్కులు, చట్టాలపై పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందనిజాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం పుట్టపర్తి కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వినియోగదారుడు కొనుగోలు చేసిన ప్రతి వస్తువుకు తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని, తద్వారా నష్టపోయిన సందర్భంలో రసీదును ఆధారంగా చేసుకొని జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి వినియోగదారుల ఫోరమ్‌లలో కేసు నమోదు చేయవచ్చని తెలిపారు. అలాగే జాతీయ వినియోగదారుల సహాయ కేంద్రం టోల్ ఫ్రీ నంబర్లు 14404 లేదా 1915 ద్వారా ఫిర్యాదు చేసి సమస్యలకు పరిష్కారం పొందవచ్చని వివరించారు. అన్ని స్థాయిల్లో వినియోగదారుల చట్టాలపై విస్తతంగా అవగాహన కల్పించాలని సూచించారు. జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వ్యాస రచన, ఉపన్యాస పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు జాయింట్ కలెక్టర్ నగదు బహుమతులు, ధ్రువపత్రాలను అందజేశారు. వినియోగదారుల చట్టాలపై అవగాహన కల్పించిన స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి కృష్ణారెడ్డి, జిల్లా విద్యాధికారి కిష్టప్ప, ఇతర జిల్లా అధికారులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు సురేష్, బాబయ్య, సిఎస్‌డిటిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళల భద్రత చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

జిల్లాలోని పలు గ్రామాల్లో పోలీసులు గ్రామాల బాట పట్టి కాలనీలలో నివసిస్తున్న మహిళలకు 'మహిళా భద్రత' పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మేరకు మంగళవారం రాత్రి గ్రామాల బాట పట్టారు. కాలనీలు, గ్రామాలను పోలీస్ అధికారులు సందర్శించి 'మహిళా భద్రత' నూతన చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజంలో మహిళల భద్రత, మహిళల రక్షణ కు బి.ఎన్.ఎస్ లో ఉన్న చట్టాలను, వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియా దుర్వినియోగం, ఆన్‌లైన్ భద్రత విషయాలపై వారికి అవగాహన కల్పించారు. మొబైల్, సోషల్ మీడియా వేదికల ద్వారా వచ్చే ప్రమాదాలను గుర్తించాలని అనుమానాస్పద లింకులు లేదా అనుచిత సందేశాలు వచ్చినప్పుడు వెంటనే పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలు, సైబర్ మోసాల గురించి వివరించారు. ఇలాంటి ఆపద సమయాల్లో తక్షణ సహాయం కోసం అందుబాటులో ఉన్న ముఖ్యమైన హెల్ప్‌లైన్ నంబర్లను తెలియజేశారు. ద్విచక్ర వాహనంలో ప్రయాణించే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలన్నారు. డయల్ 100/112 (అత్యవసర సహాయం)చైల్డ్ లైన్ 1098 (పిల్లల రక్షణ)గృహ హింస ,181మహిళ వేధింపులు 1091,సైబర్ నేరాల టోల్ ఫ్రీ 1930, సైబర్ మిత్ర తదితర వాటిని సంప్రదించాలన్నారు.

అటవీ ప్రాంతంలో డ్రోన్లతో పరిశీలన

ప్రజాశక్తి - లేపాక్షి

మండలం పరిధిలోని పరిసర అటవీ ప్రాంతాల్లో భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసేందుకు పోలీసు శాఖ ప్రత్యేక డ్రోన్ పర్యవేక్షణ నిర్వహించింది.అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలు, ప్రజా భద్రతకు విఘాతం కలిగించే పరిస్థితులను గుర్తించేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ఈ డ్రోన్ ఆపరేషన్‌ను చేపట్టినట్లు సీఐ జనార్ధన్ తెలిపారు. మంగళవారం డ్రోన్ ద్వారా అటవీ ప్రాంతంలోని భౌగోళిక పరిస్థితులు, మార్గాలు, చెరువులు, మరియు అనుమానాస్పదగా కనిపించే చలాలను రికార్డు చేసినట్లు చెప్పారు. డ్రోన్ పర్యవేక్షణలు తరచుగా నిర్వహించడం ద్వారా మండలంలో నేర కార్యకలాపాలను అరికట్టడంలో పెద్దగా ఉపయోగపడుతుందని, ప్రజలు ఎటువంటి అనుమానాస్పద చలనం గమనించినా వెంటనే పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నరేంద్ర , స్థానిక పోలీసు సిబ్బంది,వెంకటరమణ, జనార్దన్, సాంకేతికబృందాల సభ్యులు పాల్గొన్నారు.

పంచాయతీల విభజనకు దరఖాస్తులు

ప్రజాశక్తి - అమరాపురం

మండల పరిధిలో ఉన్న 11 గ్రామపంచాయతీలను 16 పంచాయతీలుగా మార్చడానికి ఆయా పంచాయతీల తీర్మానాల ద్వారా దరఖాస్తులు ఉన్నత అధికారులకు పంపిస్తున్నట్లు ఎంపిడిఒ రామారావు తెలిపారు.

ప్రతిభా విద్యార్థికి అభినందన

ప్రజాశక్తి - గుడిబండ.

వినియోగదారుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో గుడిబండ మహాత్మ జ్యోతిబా బాలికల పాఠశాల లో చదువుతున్న కుసుమ మండల స్థాయిలో ప్రథమ, జిల్లా స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచింది. పుట్టపర్తిలో జాయింట్ కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థినికి బహుమతిని అందజేశారు. కుసుమను పాఠశాల ప్రిన్సిపల్ ఆర్ వరలక్ష్మి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ జగదీష్, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలే లక్ష్యం

ప్రజాశక్తి - కొత్తచెరువు రూరల్

పుట్టపర్తి నియోజవర్గం లో ప్రజలకు మరింత దగ్గరగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్య సదుపాయాల కల్పనకు పెద్దపీట వేసిందని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర పేర్కొన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నియోజకవర్గానికి సుమారు రూ. 6.31 కోట్లతో 25 గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు , రెండు బ్లాక్ ప్రజా ఆరోగ్య యూనిట్లు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు.పుట్టపర్తి నియోజకవర్గం లో ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు చేరువ చేసేందుకు పలు ఆసుపత్రుల భవన నిర్మాణానికి తాను అడిగిన వెంటనే నిధులు మంజూరు చేయడంపై కృతజ్ఞతలు తెలిపారు.

పంటల సాగుపై అవగాహన

ప్రజాశక్తి - నంబుల పూలకుంట

మండల పరిధిలోని పెడబల్లి కొత్తపల్లి గ్రామాలలో మంగళవారం వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి పర్యటించారు ఈ సందర్భంగా ఆయన పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. విత్తన శుద్ధి నుంచి పంట కోత వరకు పాటించవలసిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

బూదిలిలో గ్రామసభ

ప్రజాశక్తి - గోరంట్ల

మండలంలోని బూదిలి గ్రామంలో సచివాలయంలో పరిపాలన గ్రామాల వైపు మంచి పాలన మన అందరి బాధ్యత అనే అంశంపై గ్రామసభ నిర్వహించారు ఈ సమావేశంలో ఎంపీడీవో కమలా బాయి మాట్లాడుతూ సచివాలయంలో ఉద్యోగులందరూ అందుబాటులో ఉంటూ అధికారులు ప్రజలకు ఎల్లవేళలా సేవలు అందించాలని ఆమె కోరారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రజలకు అందే విధంగా అందరూ బాధ్యతగా పని చేయాలని సచివాలయ ఉద్యోగులను ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ టిడిపి అధ్యక్షులు ప్రభు శంకర్, సింగల్ విండో అధ్యక్షులు శంకర్ రెడ్డి, ఎంపీటీసీ మంజునాథ్, బాలాజీ, బ్రహ్మయ్య, భూపాల్ రెడ్డి, కుమార్ గౌడ్, ఈశ్వరయ్య, విజయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎఒకు ఉత్తమ అధికారి అవార్డు

ప్రజాశక్తి - అమడగూరు

రైతు దినోత్సవం రోజున జైకిసాన్ ఫౌండేషన్ వారు వ్యవసాయ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరచిన అమడగూరు మండలం వ్యవసాయ అధికారి వెంకటరమణాచారికి ఉత్తమ అధికారిగా అవార్డు ప్రదానం చేశారు. ఆయనను మంగళవారం అనంతపురం జిల్లా పరిషత్ కార్యాలయం లో ఘనంగా సత్కరించారు. జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ , జై కిసాన్ ఫౌండేషన్ వారు ఉత్తమ అవార్డు గ్రహీత వెంకటరమణ చారికి జ్ఞాపికను అందజేశారు.

ఉపాధి చట్టం మార్పు దుర్మార్గం

ప్రజాశక్తి - ముదిగుబ్బ

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం మార్పు చేయడం దుర్మార్గమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. ఉపాధి చట్టం మార్పును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నాయకులు మంగళవారం మండలకేంద్రంలో నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం పేదల పాలిట శాపంగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బసినేని ప్రభాకర్, నిసార్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయండి

గుడిబండ : ఈనెల 28న మడకశిరలో నిర్వహించే యుటిఎఫ్ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శివా నాయక్, కదరన్న కోరారు. ఈ మేరకు ఆసంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు శ్రీ భూతన్న జిల్లా కార్యదర్శి .నరసింహప్ప, మడకశిర మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు మాలింగప్ప, జోగప్ప ఆధ్వర్యంలో గుడిబండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ గోవిందప్ప చేతుల మీదుగా యూటీఎఫ్ 4 వ జిల్లా మహాసభల పోస్టరును విడుదల చేశారు. మండలంలోని యుటిఎఫ్ నాయకులు, అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము : నెల్లూరు

ఆర్.సి.జి.2/324/2025 | ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము | తేది: 23.12.2025

ఫారం నెం. VII

(విభాగం 19(1) మరియు నియమము 25 (1) మేరకు)

(భూసేకరణలో న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పున: స్థాపన చట్టం 2013 (నెం.30/2013)

రూఢి ప్రకటన

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఉలవపాడు మండలము కరేడు గ్రామములో ఉన్న భూముల విస్తీర్ణము ఎ.260.39 సెంట్లు భూమి ప్రజాహిత కార్యాలకు అనగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, మంగళగిరి వారు ఉలవపాడు మండలము కరేడు గ్రామము నందు పారిశ్రామిక కూడలి / పరిశ్రలు స్థాపించుట కొరకు భూములు అవసరమైన ఉన్నవని, శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వారు భావించివున్నారు. భూములు ప్రజా ప్రయోజనార్థం సేకరించుటలో ఆసక్తిగల వ్యక్తుల ఆక్షేపణలు మరియు వాటిని చట్టం 13 విభాగం 15 ప్రకారం విచారించిన పిమ్మట ఈ క్రింది షెడ్యూల్ లోని భూములు సేకరించుటకు జిల్లా కలెక్టర్ వారు తృప్తించెందివున్నారు. ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, మంగళగిరి వారు భూసేకరణకు కావలసిన మొత్తమును డిపాజిట్ చేసివున్నందున, న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పున: స్థాపన చట్టం 2013 లోని విభాగము 19 (1) మేరకు ఈ క్రింది డిక్లరేషను చేయుచున్నారు.

డిక్లరేషను

ఈ క్రింది షెడ్యూలు నందు కనబరచిన విస్తీర్ణం ఎ.260.39 సెంట్లు గల భూములను, అంతియే గాని, కొంచెం తక్కువ ఎక్కువ గాని, ప్రజాహిత కార్యాలకు అంటే అనగా ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ కాన్ఫస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్, మంగళగిరి వారు ఉలవపాడు మండలము కరేడు గ్రామము నందు పారిశ్రామిక కూడలి / పరిశ్రమలు స్థాపించుట నిమిత్తము అవసరమైనట్లు న్యాయమైన పరిహారం, పారదర్శకత, పునరావాసం మరియు పున: స్తాపన చట్టం 2013 లోని విభాగము 19(1) మేరకు శ్రీయుత జిల్లా కలెక్టర్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వారు ప్రకటించుచున్నారు.

షెడ్యూల్

జిల్లా: శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా | మండలము : ఉలవపాడు | గ్రామము : కరేడు

క్రమ సంఖ్య	సర్వే నెం	పూర్తి విస్తీర్ణం	భూమిరకం	సేకరించిన విస్తీర్ణం ఎకరాలు	సంబంధితఆసామిపేరు మరియు పట్టాదారుని చిరునామా పట్టాదారు/అనుభావదారు	సరిహద్దులు ఉత్తరం	దక్షిణం	తూర్పు	పడమర	చెట్లు,కట్టడములు, మరియు ఇతరముల వివరాలు
1	799/1	2.320	పట్టా	0.200	సవరంకోటయ్య (వెంకటసుబ్బయ్య)	746 & 798	821	797	800, 803	
2			పట్టా	0.720	చేజర్లమోహనరెడ్డి (చంద్రశేఖరరెడ్డి)	746 & 798	821	797	800, 803	
3			పట్టా	0.770	సుంకరసుబ్బారెడ్డి (అంజిరెడ్డి)	746 & 798	821	797	800, 803	
4			పట్టా	0.190	సవరంశ్రీనివాసులు (కొండయ్య)	746 & 798	821	797	800, 803	
5			పట్టా	0.440	ఇతరులు (ఇతరులు)	746 & 798	821	797	800, 803	
6	800/1	2.710	ఇనాంపట్టా	0.240	జెట్టి.సుబ్బమ్మ (గోపాల్ రెడ్డి)	746 & 798	802, 803	799	1001	
7			ఇనాంపట్టా	0.380	ఉప్పిరెట్లవరమ్మ (వీర రాఘవులు)	746 & 798	802, 803	799	1001	
8			ఇనాంపట్టా	0.520	ఉప్పిరెట్లరాఘమ్మ (కొండయ్య)	746 & 798	802, 803	799	1001	
9			ఇనాంపట్టా	0.450	రాచపూడినారాయణమ్మ (వెంకయ్య)	746 & 798	802, 803	799	1001	
10			ఇనాంపట్టా	1.120	ఇతరులు (ఇతరులు)	746 & 798	802, 803	799	1001	
11	801	0.470	ఇనాంపట్టా	0.020	కరేటిపుల్లయ్య (నాగయ్య)	800	802	_	1001	
12			ఇనాంపట్టా	0.120	బత్తులసుందరరామ్ రెడ్డి (సుబ్బారెడ్డి)	800	802	_	1001	
13	802	3.500	ఇనాంపట్టా	0.170	సవరంపెద్ద సుబ్బులు (వెంకటసుబ్బయ్య)	801, 800	807	806	1001	
14			ఇనాంపట్టా	0.500	నల్లపరెడ్డిశంకరమ్మ (Err)	801, 800	807	806	1001	
15			ఇనాంపట్టా	0.400	సవరంచిన అలివేలమ్మ (చిన వెంకటరావు)	801, 800	807	806	1001	
16			ఇనాంపట్టా	0.550	లింగారెడ్డివెంకట రమణమ్మ (చంద్రశేఖర్ రెడ్డి)	801, 800	807	806	1001	
17			ఇనాంపట్టా	1.000	బత్తులసుందరరామ్ రెడ్డి (సుబ్బారెడ్డి)	801, 800	807	806	1001	
18	803	3.210	ఇనాంపట్టా	0.270	వేమూరికాంతయ్య (రామకృష్ణయ్య)	682	804	799, 819	–	
19			ఇనాంపట్టా	0.140	కొత్తూరిసుబ్బా రావు (జగ్గయ్య)	682	804	799, 819	–	
20			ఇనాంపట్టా	0.130	కొత్తూరువెంకటేశ్వర్లు (జగ్గయ్య)	682	804	799, 819	–	
21			ఇనాంపట్టా	0.270	వోటుకోటయ్య (పెద కోటయ్య)	682	804	799, 819	–	
22			ఇనాంపట్టా	2.130	దేవరపల్లిరామలింగారెడ్డి (శ్రీ)	682	804	799, 819	–	
23			ఇనాంపట్టా	0.270	మద్దూరివెంకటసుబ్బరామయ్య (వెంకటేశ్వర్లు)	682	804	799, 819	–	
24	804	0.840	పట్టా	0.420	బొడ్డుశశిధర్ రెడ్డి (సుధాకర్ రెడ్డి)	803	818	819	805	
25			పట్టా	0.420	నల్లపరెడ్డిపర్వత వర్ధనమ్మ (శివరామిరెడ్డి)	803	818	819	805	
26	806	0.720	పట్టా	0.720	కేతిరెడ్డివెంకటశేషమ్మ (రెడ్డి)	_	817	_	807	
27	807	2.860	ఇనాంపట్టా	0.440	సవరంచిన అలివేలమ్మ (చిన వెంకటరావు)	802	808, 817	806, 818	1001	
28			ఇనాంపట్టా	0.070	పాలపర్తియజ్ఞనారాయన (బుచ్చిరాజు)	802	808, 817	806, 818	1001	
29			ఇనాంపట్టా	0.380	ఉప్పాలనాగమ్మ (సుబ్బయ్య)	802	808, 817	806, 818	1001	
30			ఇనాంపట్టా	0.710	వొనకారమణారెడ్డి (వెంకారెడ్డి)	802	808, 817	806, 818	1001	
31	808	1.680	ఇనాంపట్టా	0.210	దగ్గుమాటికొండయ్య (బొందయ్య)	807	809	817	1001	
32			ఇనాంపట్టా	0.570	మావులురిరమణయ్య (చిన వెంకయ్య)	807	809	817	1001	
33			ఇనాంపట్టా	0.560	వలేటిశేషమ్మ (వీరయ్య)	807	809	817	1001	
34	809	5.120	పట్టా	0.520	నూతలపాటిరాగమ్మ (నరశింహం)	808	813	817	810	
35			పట్టా	0.520	నూతలపాటినరశింహం (కొండయ్య)	808	813	817	810	
36			పట్టా	0.530	ఇతరులు (ఇతరులు)	808	813	817	810	
37			పట్టా	0.505	ధగ్గుమటిశ్రీకాంత్ (వెంకరెడ్డి)	808	813	817	810	
38			పట్టా	0.505	ధగ్గుమటిఅనిల్ కుమార్ (వెంకరెడ్డి)	808	813	817	810	
39	810	3.020	పట్టా	0.300	దాచూరిశంకరరెడ్డి (వెంకట సుబ్బారెడ్డి)	809	811	812, 813	1001	
40			పట్టా	0.270	చల్లావెంకట సుబ్బారెడ్డి (కోటి రెడ్డి)	809	811	812, 813	1001	
41	811	1.040	ఇనాంపట్టా	0.090	బిట్రగుంటనరసింహం (చిన్నయ్య)	810	_	812	1001	
42			ఇనాంపట్టా	0.860	దాచూరిశంకరరెడ్డి (వెంకట సుబ్బారెడ్డి)	810	_	812	1001	
43			ఇనాంపట్టా	0.090	బిట్రగుంటవెంకట సుబ్బయ్య (చిన్నయ్య)	810	_	812	1001	
44	813	3.620	ఇనాంపట్టా	0.710	చుండూరిశ్రీనివాస చారి (సుబ్రహ్మణ్యం)	817, 814	812	–	809, 810	
45			ఇనాంపట్టా	0.910	సవరంచిన వెంకటరావు (పెద్ద సుబ్బులు)	817, 814	812	–	809, 810	
46			ఇనాంపట్టా	0.800	సవరంవంశీకృష్ణ (చిన వెంకట్రావు)	817, 814	812	–	809, 810	
47	815	2.330	పట్టా	1.170	సామంతులవిమలమ్మ (రమణారెడ్డి)	819	814	822	816	
48			పట్టా	1.160	సవరంకోటమ్మ (రామయ్య)	819	814	822	816	
49	816	2.890	పట్టా	0.020	ఇతరులు (ఇతరులు)	818	814	815	817	
50			పట్టా	2.870	బద్వేలిశ్రీ దీప (విష్ణు సాగర్ రెడ్డి)	818	814	815	817	
51	818-1	3.590	పట్టా	3.590	కేతిరెడ్డివెంకటశేషమ్మ (రెడ్డి)	804	806, 817	816, 819	807,805	
52	818-2	0.890	పట్టా	0.890	కేతిరెడ్డివెంకటశేషమ్మ (రెడ్డి)	804	806, 817	816, 819	807,805	
53	820	1.480	పట్టా	0.740	ఎందేటిరమేష్ బాబు (పోలయ్య)	821	819	822	_	
54			పట్టా	0.740	వోటుపెద కోటయ్య (సింగయ్య)	821	819	822	_	
55	821	3.590	పట్టా	1.500	ఆళ్ళవెంకట రమణారెడ్డి (చెంచిరెడ్డి)	822	819	820	799	
56			పట్టా	0.680	బత్తులశోభారాణి (రాఘువ రెడ్డి)	822	819	820	799	
57			పట్టా	0.670	నల్లపరెడ్డిపర్వత వర్ధనమ్మ (శివరామిరెడ్డి)	822	819	820	799	
58			పట్టా	0.740	బద్వేలిశ్రీ దీప (విష్ణు సాగర్ రెడ్డి)	822	819	820	799	
59	825	1.570	ఇనాంపట్టా	0.530	రామాలశేషమ్మ (కోటిరెడ్డి)	824	828	826	822	
60			ఇనాంపట్టా	0.260	బడితలమల్లిఖార్జునరావు (వెంకయ్య)	824	828	826	822	
61			ఇనాంపట్టా	0.780	జెట్టి.రామకోటారెడ్డి (పెద్దలచ్చారెడ్డి)	824	828	826	822	
62	827	1.260	ఇనాంపట్టా	1.260	బొడ్డుశ్రీనివాసులరెడ్డి (గోపాల్ రెడ్డి)	_	829	826	828	
63					ఇతరులు (ఇతరులు)	_	829	826	828	
64					సామంతులసీతమ్మ (రామిరెడ్డి)	_	829	826	828	
65	829	3.360	ఇనాంపట్టా	0.690	బాగాలలక్ష్మి కాంతమ్మ (నాగభూషణం)	828	830	826	812	
66			ఇనాంపట్టా	0.410	లింగారెడ్డి.ఆదినారాయణరెడ్డి (సుబ్బరామిరెడ్డి)	828	830	826	812	
67	833	5.220	పట్టా	1.300	మంచిరాజుదుర్గా రాంబాబు (చంద్రశేఖర్ రావు)	838	832	834	831	
68			పట్టా	1.310	మంచిరాజువెంకట దుర్గా మధుసూదనరావు (చంద్రశేఖర్ రావు)	838	832	834	831	
69			పట్టా	2.610	మంచిరాజుకృష్ణమెహనరావు (ఆదినారాయణ)	838	832	834	831	
70	836	3.170	పట్టా	1.590	కుంకాలమునిశేషమ్మ (నరసింహారెడ్డి)	837	835	846	834	
71			పట్టా	0.800	కుంకాళరామకృష్ణారెడ్డి (నరసింహారెడ్డి)	837	835	846	834	Savaka
72			పట్టా	0.780	కుంకాలమాల కొండారెడ్డి (ఆది శేషా రెడ్డి)	837	835	846	834	
73	837	4.310	పట్టా	1.440	బత్తులరమణా రెడ్డి (కృష్ణా రెడ్డి)	839	836	840	834	
74	838	1.400	ఇనాంపట్టా	0.460	ఆల్చూరివెంకట రమణారెడ్డి (చిన్న వెంకట సుబ్బారెడ్డి)	_	833	839	831	
75			ఇనాంపట్టా	0.240	గుడ్లుంవెంకయ్య (సదా శివయ్య)	_	833	839	831	
76			ఇనాంపట్టా	0.240	గుడ్లూరిహనుమంతరావు (గుడ్లూరి)	_	833	839	831	
77			ఇనాంపట్టా	0.110	దైతఫణిరాజ్కుమార్ (సుబ్బరామయ్య)	_	833	839	831	
78	839	2.190	ఇనాంపట్టా	1.090	ఆల్చూరివెంకట రమణారెడ్డి (చిన్న వెంకట సుబ్బారెడ్డి)	_	837	840	838	
79			ఇనాంపట్టా	0.280	దైతఫణిరాజ్కుమార్ (సుబ్బరామయ్య)	_	837	840	838	
80	841	4.290	పట్టా	0.640	బత్తులశేషారెడ్డి (వీరారెడ్డి)	860	842	859	840	
81			పట్టా	0.380	నల్లపురెడ్డిశివరామి రెడ్డి (నారాయణ రెడ్డి)	860	842	859	840	
82			పట్టా	1.500	మల్లవరపువెంకటేశ్వర్లు (శేషయ్య)	860	842	859	840	
83			పట్టా	1.140	ఉమ్మడిపోలుచిన రమణయ్య (సుబ్బయ్య)	860	842	859	840	
84			పట్టా	0.630	బత్తులరవీంద్ర రెడ్డి (శేషారెడ్డి)	860	842	859	840	
85	842	2.200	ఇనాంపట్టా	0.830	బత్తులశేషారెడ్డి (వీరారెడ్డి)	841	843	859	840	
86			ఇనాంపట్టా	0.820	బత్తులరవీంద్ర రెడ్డి (శేషారెడ్డి)	841	843	859	840	
87	844	3.480	ఇనాంపట్టా	0.740	దాచూరివెంకారెడ్డి (నరసారెడ్డి)	843	845	853	840	
88			ఇనాంపట్టా	1.480	లింగారెడ్డిమధుసూదనరెడ్డి (రమణారెడ్డి)	843	845	853	840	
89			ఇనాంపట్టా	1.260	బొడ్డుశ్రీనివాసులరెడ్డి (గోపాల్ రెడ్డి)	843	845	853	840	
90	845	3.600	ఇనాంపట్టా	0.450	వేలమూరిశివప్రసాద్ (రామక్రిష్ణ)	844	848	849	846	
91			ఇనాంపట్టా	0.900	కత్తిరమణయ్య (వెంకటేశ్వర్లు)	844	848	849	846	
92			ఇనాంపట్టా	0.450	కుంకళాదేవసేన (ఆదిశేషారెడ్డి)	844	848	849	846	
93			ఇనాంపట్టా	0.450	ఇతరులు (ఇతరులు)	844	848	849	846	
94	849	3.310	పట్టా	2.210	లింగారెడ్డిమధుసూదనరెడ్డి (రమణారెడ్డి)	844	848	850	845	
95			పట్టా	1.100	కొండ్రెడ్డిబాస్కర్ రెడ్డి (తిరుపతిరెడ్డి)	844	848	850	845	
96	853-1	1.920	పట్టా	1.920	స్వర్ణరామచంద్రా రెడ్డి (చిన వెంకట సుబ్బా రెడ్డి)	843	852	854	844	
97	853-2	0.280	పట్టా	0.280	స్వర్ణహస్విత్ రెడ్డి (మైనర్ గార్డియన్ సుమంత్ రెడ్డి)	843	852	854	844	
98	854-2	2.190	పట్టా	0.500	ఆళ్ళసువర్చల (వెంకట రమణారెడ్డి)	855	956	876	853	
99			పట్టా	0.160	బద్వేలిశ్రీ దీప (విష్ణు సాగర్ రెడ్డి)	855	956	876	853	
100			పట్టా	1.000	ఆళ్ళసువర్చల (వెంకట రమణారెడ్డి)	855	956	876	853	
101			పట్టా	0.530	బద్వేలిశ్రీ దీప (విష్ణు సాగర్ రెడ్డి)	855	956	876	853	
102	855-1	1.020	పట్టా	0.260	కేసవరపువానమ్మ (కృష్ణారెడ్డి)	862	854	875	856	
103			పట్టా	0.760	కేశవరపువెంకట నారాయణ రెడ్డి (వెంకట కృష్ణా రెడ్డి)	862	854	875	856	
104	855-2	1.140	పట్టా	0.070	లింగారెడ్డివెంకట రమణమ్మ (చంద్రశేఖర్ రెడ్డి)	862	854	875	856	
105			పట్టా	0.570	కలికిమధుసూదన రెడ్డి (కృష్ణారెడ్డి)	862	854	875	856	
106			పట్టా	0.500	కేశవరపుక్రిష్ణారెడ్డి (కొండారెడ్డి)	862	854	875	856	
107	857-1	1.400	పట్టా	0.200	దాచూరిశివా రెడ్డి (చిన సుబ్బారెడ్డి)	858	843	856	859	
108			పట్టా	0.500	విజయనాగరపట్నం మలకొండయ్య (పెద్దరాఘువులు)	858	843	856	859	
109			పట్టా	0.700	దాచూరిశివా రెడ్డి (చిన సుబ్బారెడ్డి)	858	843	856	859	
110	857-2	2.180	పట్టా	1.230	కలికిమధుసూదన రెడ్డి (కృష్ణారెడ్డి)	858	843	856	859	
111			పట్టా	0.500	కొక్కిలిగడ్డవాణి (ఏడుకొండలు)	858	843	856	859	
112			పట్టా	0.450	కొక్కిలిగడ్డవాణి (ఏడుకొండలు)	858	843	856	859	

ఆర్టీసీ అధికారికి వినతిపత్రం అందిస్తున్న సిపిఎం నాయకులు

ఆర్టీసీ బస్టాండ్‌లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి:సిపిఎం

ప్రజాశక్తి-పెనుకొండ

పెనుకొండ ఆర్టీసీ బస్టాండ్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని సిపిఎం నాయకులు కోరారు. ఈ మేరకు వారు మంగళవారం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిపో ఇన్‌ఛార్జికి అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు హరి, నాగరాజు, బాబావలి, వెంకటరాముడు మాట్లాడుతూ బస్సులు వచ్చు పోవు వేళలు సమయపాలన గోడకు అతికించారని అందులో సమయపాలన లేదని అన్నారు. కంట్రోలర్ వద్ద సరైన సమాచారం ఉండదన్నారు. ఏ సమయానికి ఏ బస్సు వస్తుందో రాదో అని చెప్పే వారుండన్నారు. కంట్రోలర్ వద్ద బస్సు వేళలకు సంతకాల షీట్ ఉంటుందని అయితే అందులో సంతకాలు ఉండవని అన్నారు. తాగునీరు బోర్డు ఉంటుందేకాని తాగునీరు ఉండదన్నారు. మరుగుదొడ్లు, మూత్రశాల సమస్య తీవ్రంగా ఉందని మహిళలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మరుగుదొడ్లు శుభ్రంగా ఉండవని చిన్నపాటి వర్షానికి బస్ స్టేషన్ ఆవరణలో నీరు నిలిచి ప్రయాణికులకు రాక పోకలకు ఆటంకంగా ఉంటుందని చెప్పారు. బస్ స్టేషన్ ఎదురుగా ప్రైవేట్ బస్సులు ఆపడం వల్ల ఆటోలు, ద్విచక్ర వాహనాలు లోపలకు వచ్చే ప్రయాణికులకు సమస్యగా ఉంటుందన్నారు. ప్రైవేట్ బస్సులు ఎదురుగా ఆపకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బస్ స్టేషన్ ఆవరణ లోపల ప్రైవేట్ వాహనాలు నిలిపేస్తున్నారని కొన్ని అక్కడే ఉంటున్నాయని అన్నారు. బస్ స్టేషన్ ఆవరణంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కూర్చొవడాని సౌకర్యం లేదని వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు. తక్షణం బస్ స్టేషన్ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు నరసింహ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రైతు దినోత్సవం

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోనిరిషి విద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సమీపంలో ని పొలానికి వెళ్లి సాగు పనుల్లో పాల్గొన్నారు. విద్యార్థులు నేలను దున్నడం, విత్తనాలు నాటడం వంటి వ్యవసాయ పనులు చేసి రైతుల కష్టాన్ని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు రైతుల ప్రాముఖ్యతపై ప్రసంగాలు చేశారు, రైతుల శ్రమ వల్లే సమాజం నిలబడుతోందని, రైతులను గౌరవించాల్సిన అవసరం ఉందని విద్యార్థులు తమ ప్రసంగాల్లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ భాస్కర్, ప్రిన్సిపల్ కరణ్ స్వరూప సింగ్, వైస్ ప్రిన్సిపల్ కల్యాణి, ఎఒ రంగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధే ధ్యేయం

ప్రజాశక్తి - బుక్కపట్నం

గ్రామపంచాయతీ అభివృద్ధే తమ ధ్యేయమని మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచి నాగలక్ష్మి రాజు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని చిన్నాగమ్మ స్వామి దేవాలయం వద్ద తాగునీటి సౌకర్యార్థం నూతన బోరు వేయించారు. ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి, ప్రజలకు అందుబాటులో ఉంటూ పంచాయతీని అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని తెలిపారు. గ్రామ పరిశుభ్రత, వీధిలైట్లకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. తాగునీటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఓల్డ్ ఇందిరానగర్ కాలనీలో నూతన బోరు వేయించి, పైప్‌లైన్ వేయించామని, అదేవిధంగా గ్రామంలోని దేవాలయాలకు నూతన బోర్లు వేయించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఈశ్వర్, సిబ్బంది వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, అనిల్, రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నూతన బోరుకు భూమి పూజ చేస్తున్న సర్పంచి

తప్పు ఒకరిది ... దండన మరొకరికి..!

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

సోమందేపల్లి మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో గత మూడు నెలల క్రితం ఫుడ్ పాయిజన్ విషయంలో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటనలో తప్పు ఒకరిదైతే దండన మరొకరికి పడిందని బాధితురాలు వనిత శ్రీ ఆరోపించారు. ఈ మేరకు ఆమె మంగళవారం సత్యసాయి జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. సోమందేపల్లి మండలంలో పనిచేస్తున్న తనకు ఈ సంఘటనతో ఎలాంటి సంబంధం లేకున్నా తనను బదిలీ చేయడం అన్యాయమని ఆమె వాపోయారు. ఇదే విషయాన్ని సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు డైరెక్టర్ దేవరాజుకు సోమవారం విన్నవించడానికి వెళ్లగా, తనను ఆఫీసులోకి కూడా రానివ్వలేదని ఆమె ఆవేద వ్యక్తం చేశారు. ఈ బదిలీని రద్దు చేయాలని ఆమె అధికారులను కోరారు. ఒకేషనల్ కోర్సులో పనిచేసే ఇన్‌స్ట్రక్టర్, మెస్ మెస్, బాధ్యతలు అప్పజెప్పకపోయినా కక్ష పూర్వకంగా ఈ బదిలీ జరిగిందని చెప్పారు. అధికారులు పునరాలోచ న చేసి తనకు సోమందేపల్లి నుండి రొద్దంకు బదిలీ చేసిన ఉత్తర్వులను రద్దుచేసి యథా స్థానంలోనే కొనసాగించాలని ఆమె కోరారు.

పత్రం చూపుతున్న వనితశ్రీ

ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలల్లో స్టెమ్ ఎక్స్‌పో

ప్రజాశక్తి-పెనుకొండ

ప్రగతి, గ్లోబల్ జెన్ పాఠశాలల్లో శ్రీనివాసులు ఆద్వర్యంలో మంగళవారం స్టెమ్ ఎక్స్‌పోను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పెనుకొండ. డివైఇఒ జాన్ రెడ్డి, నెల్లూరు సబ్ కలెక్టర్ పద్మావతి, ఎంఇఒ సుధాకర్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సుదర్శన్, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శ్రీలత హాజరమయ్యారు. ఈసందర్భ:గా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం స్టెమ్ ఎక్స్‌పోను అతిథులు ప్రారంభించారు. విద్యా ర్థులు చేసిన నమూనాలు, ప్రయోగాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ప్రయోగాల గురించి అతిథులకు వివరించారు. నర్సరీ నుంచి 9 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు దాదాపుగా 250 ప్రదర్శ, ప్రయోగాలు చేశారు. చిన్న పిల్లల కూరగాయలు, పండ్లు, వాహనాల వేషధారణ అద్భుతంగా ఉంది. విద్యార్థులు వాటి ఉపయోగాలు విటమిన్స్ గురించి వివరించారు. అదే విధంగా సర్వమత సమ్మేళనానికి ప్రతీకగా సంక్రాంతి, రంజాన్, క్రిస్మస్ పండుగల వాతావరణాన్ని రూపొందించారు. విద్యార్థులు పలు వేషధారణలో పండుగల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ముఖ్య అతిధులను పాఠశాల కరస్పాండెంట్ సన్మానించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వై. మంజువాణి, పాఠశాలల డైరెక్టర్లు సాయి సృజన, సాయి శ్రీధర్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయలు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

వివరాలు వెల్లడిస్తున్న అధికారులు

జనన ధ్రువీకరణ పత్రాల మంజూరులో అక్రమాలు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

రాష్ట్రవ్యాప్తంగా జనన ధ్రువీకరణ పత్రాలు మంజూరు విషయంలో రిజిస్ట్రేషన్ పోర్టల్ ను ఉపయోగించి కొన్ని గ్రామ పంచాయితీల లో గ్రామంలో ఉన్న జనసంఖ్య కంటే ఎక్కువగా జనన ధ్రువపత్రాలు మంజూరు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని రాష్ట్ర జనన మరణాల రిజిస్ట్రేషన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం జిల్లా వైద్య శాఖ అధికారి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. సత్య సాయి జిల్లా వ్యాప్తంగా రెండు రోజులు నిర్వహించిన తనిఖీల్లో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పెద్దపెద్ద ఆసుపత్రులు, నగరాల్లో నమోదు కానీ జనన ధ్రువీకరణ పత్రాలు, ఒక మండల కేంద్రంలో ఎక్కువ కావటంపై రాష్ట్రవ్యాప్తంగా తనిఖీలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ యూనిట్లు 15758 ఉండగా సత్యసాయి జిల్లాలో 555 జనన మరణ ధ్రువీకరణ యూనిట్లు ఉన్నాయి. వీటిలో ఏ గ్రామపంచాయతీలో జనన ధ్రువీకరణాలు ఎక్కువ నమోదు నమోదు అయ్యాయో వాటిలో తనిఖీ చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గతంలో 4046 నకిలీ ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసిన ఆగిలి మండలం కొమిరేపల్లి, తరువాత అదే మండలంలోనే రమణయ్య పల్లి గ్రామపంచాయతీలో మంగళవారం నిర్వహించిన తనిఖీల్లో విస్తు పోయే నిజాలు బయటపడ్డాయన్నారు. ఈ గ్రామపంచాయతీలో సైతం మరిన్ని నకిలీ ధ్రువపత్రాలు వెలుగు చూశాయన్నారు. ఈ పంచాయతీలో కర్నాటక, బీహార్, ఉత్తర ప్రదేశ్, రాష్ట్రాలకు చెందిన వ్యక్తుల పేరుమీద జనన ధ్రువపత్రాలు మంజూరయ్యాయన్నారు. మంజూరు చేసిన ధ్రువపత్రాలను ఆధార్ కార్డు నమోదు, ఫోన్ నెంబర్లు, తండ్రి పేరు సైతం నమోదు చేయకుండా జనన ధ్రువ పత్రాలు రిజిస్ట్రేషన్ చేయడంపై పలు సందేహాలకు తావిస్తోందని అన్నారు. ముఖ్యంగా 2021లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో పంచాయతీ సెక్రటరీలకు ఇచ్చిన రిజిస్ట్రేషన్ పోర్టల్ కు సంబంధించిన లాగిన్ అప్‌డేషన్ చేసుకోకుండా పాత లాగిన్, పాస్వర్డ్ మీదే వాడడం వలన ఈ సమస్య ఉత్పన్నమయ్యాయని చెప్పారు. గతంలో సైతం సచివాలయ సిబ్బందికి గ్రామపంచాయతీల సిబ్బందికి, జిల్లా అధికారులు హెచ్చరికలు జారీ చేసినా వారు స్పందించకపోవడంతో ఇలాంటి సమస్యలు ఉత్పన్నమయ్యాయని ఆయన తెలిపారు. ఏ పంచాయతీలో అయితే 50 కన్నా ఎక్కువ జనన ధ్రువ పత్రాలు మంజూరు అయ్యాయో ఆ పంచాయతీలను నిశితంగా తనిఖీలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఇందులో భాగంగా సోమ మంగళవారాల్లో సత్యసాయి జిల్లా పరిధిలోని సోమందేపల్లి, లేపాక్షి, గోరంట్ల ,బత్తలపల్లి, అగలి, కదిరి మునిసిపాలిటీలో తనిఖీలు చేపట్టామన్నారు. ఇందులో అక్రమాలకు పాల్పడ్డ వారిపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే కొన్ని పంచాయతీ సెక్రటరీల పై సైబర్ క్రైమ్ పోలీసులకు సమాచారం ఇచ్చామని వారు దర్యాప్తు చేపట్టారని బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతేకాక జిల్లా పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల రిజిస్ట్రేషన్ అధికారుల లాగిన్ యూజర్ ఐడి లను బ్లాక్ చేయడం జరిగిందని, కొత్తగా చేసుకునేవారు జిల్లా కార్యాలయానికి వచ్చి వాటిని పునరుద్ధరించుకుని వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనన మరణాల స్టాటిస్టికల్ అధికారి కళాధర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

హాకీ పోటీల విజేత కెహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు

ప్రజాశక్తి - ధర్మవరం రూరల్

అనంతపురం ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో ఈనెల 21న జరిగిన హాకీ క్రీడా పోటీలలో ధర్మవరం పట్టణం కే.హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల జట్టు ఆర్ట్స్ కళాశాల జట్టును ఓడించి విజేతగా నిలిచిందని ఆ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన విజేత జట్టు సభ్యులను అభినందించారు.

పంచాయతీ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - చిలమత్తూరు

ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని కోడూరు గ్రామ పంచాయతీ పంచా యతీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే తమకు వేతనాలు చెల్లించాలంటూ మంగళవారం కోడూరు గ్రామ సచివాలయం ఎదుట కార్మికులు నిరసనకు దిగారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ మురుగు, చెత్త తొలగింపు వంటి పనులు చేస్తున్నప్పటికీ ఐదు నెలలుగా తమకు వేతనాలు అందడం లేదని వాపోయారు. ఇతర ప్రభుత్వ ఉద్యోగులందరికీ క్రమం తప్పకుండా వేతనాలు చెల్లిస్తున్న ప్రభుత్వం, అత్యంత కష్టమైన పనులు చేసే పంచాయతీ కార్మికులను మాత్రం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. వేతనాలు లేక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందని, అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే వేతనాలు చెల్లించకపోతే విధులను బహిష్కరిస్తామని, ఎలాంటి పనులు చేయబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.

నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

నైపుణ్యంతో పనిచేయండి

ప్రజాశక్తి - కొత్త చెరువు

ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులు ఎంతో బాధ్యతాయుతంగా కంపెనీ ఆర్థిక ఎదుగుదలకు కష్టపడి పనిచేసి బాగా రాణించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర సూచించారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని శివ సాయి డిగ్రీ కళాశాలలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు 434 మంది హాజరుకాగా వీరిలో ఎంపికైన 182 మంది అభ్యర్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆయా కంపెనీల నుంచి నియామక పత్రాలు అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గం లోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పన ధ్యేయంగా జాబ్ మేళాను ఏర్పాటు చేశామని తెలిపారు. నియోజకవర్గంలో ఇప్పటికే మూడుసార్లు జాబ్ మేళా నిర్వహించామన్నారు. ఈ ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా ఈ జాబ్ మేళాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళా కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి హరికృష్ణ, సీడ్ యాప్ జేడీఎం సూర్యనారాయణ, స్కిల్ డెవలప్మెంట్ సంస్థ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వందలాది మంది యువతీ యువకులు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష

ప్రజాశక్తి - బత్తలపల్లి

రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ఆయా శాఖల అధికారులతో డివిజనల్ అభివృద్ధి అధికారి జనార్ధన్ రావు మంగళవారం సమీక్ష నిర్వహించారు. బత్తలపల్లి లోని మండల పరిషత్ కార్యాలయంలో డివిజనల్ అధికారి జనార్దన్ రావు వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి ఆయా శాఖల ద్వారా అమలవుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకుంటూ వాటిని సక్రమంగా అమలు అయ్యేలా చూడాలని సూచించారు. అంతకుముందు ఈదుల ముష్టూరు పంచాయతీ కేంద్రంలో సచివాలయాన్ని సందర్శించారు.అక్కడ నిర్మిస్తున్న షెడ్డు, నిర్వహిస్తున్న సర్వే గురించి పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహనాయుడు, డిప్యూటీ ఎంపీడీవో క్రిష్టప్ప, గ్రామ సచివాలయాల అధికారి రామ్మోహన్ నాయుడు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

113	858-1	2.050	పట్టా	0.020	లింగారెడ్డిచంద్రశేఖర రెడ్డి (సుబ్బారామిరెడ్డి)	861	857	855	859	
114			పట్టా	1.650	నల్లపురెడ్డిఅపర్ణ (శివరామి రెడ్డి)	861	857	855	859	
115			పట్టా	0.380	నల్లపురెడ్డిప్రభావతమ్మ (రామకృష్ణారెడ్డి)	861	857	855	859	
116	858-2	0.880	పట్టా	0.020	లింగారెడ్డిచంద్రశేఖర రెడ్డి (సుబ్బారామిరెడ్డి)	861	857	855	859	
117			పట్టా	0.480	నల్లపురెడ్డిఅపర్ణ (శివరామి రెడ్డి)	861	857	855	859	
118			పట్టా	0.380	నల్లపరెడ్డిసింధుప్రియ (శ్యామ్ గోపాలరెడ్డి)	861	857	855	859	
119	860	2.060	పట్టా	1.000	లింగారెడ్డిచంద్రశేఖర రెడ్డి (సుబ్బారామిరెడ్డి)	824	841	861	839	
120			పట్టా	1.060	లింగారెడ్డిసుబ్బారామిరెడ్డి (వెంకటసుబ్బారెడ్డి)	824	841	861	839	
121	862	2.840	ఇనంపట్టా	1.420	కేతిరెడ్డివెంకటశేషమ్మ (రెడ్డి)	863	875	873	861	
122			ఇనంపట్టా	1.000	నల్లపురెడ్డిప్రభావతమ్మ (రామకృష్ణారెడ్డి)	863	875	873	861	
123			ఇనంపట్టా	0.420	నల్లపరెడ్డిశ్యామ్ గోపాల్ రెడ్డి (రామకృష్ణారెడ్డి)	863	875	873	861	
124	863	6.020	ఇనంపట్టా	0.750	చెనికలసుబ్బమ్మ (వెంకట నరసింహం)	864	862	868	864	
125			ఇనంపట్టా	0.750	చెనికలచిన వెంకయ్య (వెంకట నరసింహం)	864	862	868	864	
126			ఇనంపట్టా	1.050	పోటునారాయణ (వెంగయ్య)	864	862	868	864	
127			ఇనంపట్టా	0.760	మంచిరాజుదుర్గా రాంబాబు (చంద్రశేఖర్ రావు)	864	862	868	864	
128	865	0.710	ఇనంపట్టా	0.170	గంజిపెదమాలకొండయ్య (నరసయ్య)	793	864	867	824	
129			ఇనంపట్టా	0.180	పోకూరిపారిజాతం (హరి గోపాలు)	793	864	867	824	
130			ఇనంపట్టా	0.040	సవరంవెంకట్రావు (కోటయ్య)	793	864	867	824	
131			ఇనంపట్టా	0.040	సవరంఈశ్వరమ్మ (వెంకటరావు)	793	864	867	824	
132			ఇనంపట్టా	0.180	చెరువుపల్లినాగ వెంకట జనార్ధన కృష్ణ సాయి (వెంకట సుబ్బారావు)	793	864	867	824	
133	866	3.390	పట్టా	1.250	ఉమ్మడిప్రోలుశ్రీనివాసులు (సుబ్బయ్య)	868	865	863	867	
134			పట్టా	0.820	కొల్లిచిన్న కోటయ్య (అంకయ్య)	868	865	863	867	
135			పట్టా	0.500	చల్లాహైమావతి (అంకబాబు)	868	865	863	867	
136			పట్టా	0.820	కుమ్మరిగంగయ్య (కొండయ్య)	868	865	863	867	
137	867-3	1.240	పట్టా	1.240	చెరువుపల్లినాగ వెంకట జనార్ధన కృష్ణ సాయి (వెంకట సుబ్బారావు)	793	866	868	865	
138	870-1	0.650	పట్టా	0.650	కలికిరమణారెడ్డి (చిన వెంకా రెడ్డి)	792	869	790	868	
139	870-2	1.100	పట్టా	0.250	కొల్లూరుచిన్నమ్మ (వెంకటసుబ్బయ్య)	792	869	790	868	
140			పట్టా	0.250	కొల్లూరువిజయమ్మ (కోతెస్వరావు)	792	869	790	868	
141			పట్టా	0.600	సవరంశ్రీనివాసులు (రమణయ్య)	792	869	790	868	
142	870-3	1.390	పట్టా	0.350	కొల్లూరుచిన్నమ్మ (వెంకటసుబ్బయ్య)	792	869	790	868	
143			పట్టా	0.360	కొల్లూరువిజయమ్మ (కోతెస్వరావు)	792	869	790	868	
144			పట్టా	0.680	అల్లూరిప్రభాకర రావు (శివరామయ్య)	792	869	790	868	
145	870-4	1.160	పట్టా	0.570	కొల్లూరునాగేశ్వరరావు (వెంకటసుబ్బయ్య)	792	869	790	868	
146			పట్టా	0.590	తన్నీరుబ్రహ్మయ్య (పెద మాలకొండయ్య)	792	869	790	868	
147	870-5	1.260	పట్టా	0.570	ఆనోదిసీతారత్నం (వెంకటేశ్వర్లు)	792	869	790	868	
148			పట్టా	0.690	తన్నీరుబ్రహ్మయ్య (పెద మాలకొండయ్య)	792	869	790	868	
149	874-1	3.450	పట్టా	0.900	ఆళ్ళవెంకారెడ్డి (చెంచి రెడ్డి)	862	876	873	875	
150			పట్టా	2.550	ఇతరులు (ఇతరులు)	862	876	873	875	
151	874-2	0.290	పట్టా	0.290	చెరువుపల్లినాగవెంకటసాయి వరలక్ష్మి (కిడంబి మారుతీ శ్రీకాంత్)	862	876	873	875	
152	883	2.380	ఇనంపట్టా	0.380	బొద్దుఅశోక్ రెడ్డి (జయరామిరెడ్డి)	884	881	882	885	
153			ఇనంపట్టా	2.000	బత్తులమాధురి (వెంకటరమణా రెడ్డి)	884	881	882	885	
154	885	2.560	ఇనంపట్టా	1.030	యెందేటిచంద్రశేఖర బాబు (పోలయ్య)	888	886	883	887	
155			ఇనంపట్టా	0.500	గాలిగోపాలకృష్ణమూర్తి (రామారావు)	888	886	883	887	
156			ఇనంపట్టా	1.030	యెందేటిమధుబాబు (పోలయ్య)	888	886	883	887	
157	968	2.370	పట్టా	1.340	మెట్టరామకృష్ణ రెడ్డి (అచ్చిరెడ్డి)	970	967	972	1044	
158			పట్టా	0.300	బత్తులఆదినారాయణ రెడ్డి (చిన్న వెంకారెడ్డి)	970	967	972	1044	
159	969-1	0.730	పట్టా	0.730	చేజెర్లమధుసుధన్ రెడ్డీ (కోటిరెడ్డి)	985	968	970	1028	
160	969-2	0.590	పట్టా	0.190	చేజెర్లమధుసుధన్ రెడ్డీ (కోటిరెడ్డి)	985	968	970	1028	
161	969-3	1.750	పట్టా	0.330	సన్నెబోయినవసంత లక్ష్మి (బాబురావు)	985	968	970	1028	
162			పట్టా	0.410	సన్నీబోయిన వీరరాఘయ్య (వెంకయ్య)	985	968	970	1028	
163			పట్టా	0.020	ఇతరులు (ఇతరులు)	985	968	970	1028	
164	970-3	0.480	పట్టా	0.290	మెట్టరామకృష్ణ రెడ్డి (అచ్చిరెడ్డి)	_	968	971	969	
165			పట్టా	0.070	బత్తులఆదినారాయణ రెడ్డి (చిన్న వెంకారెడ్డి)	_	968	971	969	
166	971-1	5.250	ఇనంపట్టా	5.250	చేజర్లశివా రెడ్డి (నరసా రెడ్డి)	984	972	974	969	
167			ఇనంపట్టా		చేవూరికోటయ్య (సుబ్బరామయ్య)	984	972	974	969	
168			ఇనంపట్టా		ఉదయగిరికోటయ్య (జాలయ్య)	984	972	974	969	
169			ఇనంపట్టా		స్వర్లవెంకట సుబ్బమ్మ (రెడ్డి)	984	972	974	969	
170			ఇనంపట్టా		మక్కెవెంకట రమేష్ (వెంకటేశ్వర్లు)	984	972	974	969	
171			ఇనంపట్టా		చేవూరిపెద వెంకటేశ్వర్లు (కోటయ్య)	984	972	974	969	
172			ఇనంపట్టా		చేవూరివెంకట రమణయ్య (కోటయ్య)	984	972	974	969	
173			ఇనంపట్టా		ఇతరులు (ఇతరులు)	984	972	974	969	
